నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం 11 మార్చి 2023



కుక్కల దాడిలో ఐదు గొర్రెల మృతి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

వీధి కుక్కల దాడిలో ఐదు గొర్రెలు మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. పట్టణంలోని ఎల్లమ్మ బజారులో నివాసం ఉంటున్న కొమురయ్య తనకున్న గొర్రెల మందను మేత కోసం తీసుకెళ్తున్నాడు. అదే క్రమంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేయడంతో 5 గొర్రెలు మృతి చెందాయి. కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందడంతో కొమురయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు తనకు న్యాయం చేయాలని కోరారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-చిన్నకోడూరు

ప్రభుత్వ పథకాలను ముదిరాజులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ చిన్నకోడూరు మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయం ఆవరణంలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య శాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. రూ.10 లక్షలు సీసీరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్ చంద్ర, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఎంపిటిసి పానుగంటి శారద రమేష్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, ముదిరాజ్ సంఘం నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-నంగునూరు

ఏప్రిల్ 3 నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షల సందర్భంగా శుక్రవారం నంగునూరు మండలంలోని నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాజగోపాల్ పేట, అక్కెనపల్లి మోడల్ స్కూల్‌లను తహశీల్దార్ దిలీప్ నాయక్, రాజగోపాల్ పేట ఎస్సై మహిపాల్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లింగం పరిశీలించారు. తాగునీరు, మరుగుదొడ్లు, కరెంటు, ఇతర మౌలిక సదుపాయాలు, సౌకర్యాలపై ఆయా ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోయతుమ్మెదను తోడేస్తున్నారు



మోయతుమ్మెద వాగు నుంచి ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్న దృశ్యం

- రాత్రింభవళ్లు అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు
- ట్రాక్టర్లలో తరలించడానికి మామూళ్లు వసూలు
- ఉన్నతాధికారులకు వాటాలు?
- అక్రమార్కులకు పుష్కలంగా అధికారుల అండదండలు
- చర్యల్లేకపోవడంతో రెచ్చిపోతున్న ఇసుకాసూరులు

నవతెలంగాణ-బెజ్జంకి

ఇసుకాసురులకు రెవెన్యూ, మైనింగ్ అధికారులు అందినంత సహకారం అందజేస్తున్నారని మండలంలో విమర్శలు వినిపిస్తున్నాయి. కళ్ల ముందు నుంచి ప్రకృతి ప్రసాదించిన ఇసుక వనరును మాఫీయదారులు దోపిడీ చేసుకుంటూ అక్రమంగా తరలిస్తున్నా అధికారులు ఉత్సవ విగ్రహాళ్లా నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గాగీల్లపూర్, తోటపల్లి గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగులోని ఇసుకను రవాణదారులు బేషరుతుగా తరలించడం అధికారుల అండదండలకు నిదర్శనంగా నిలుస్తోంది. విచ్చలవిడి తవ్వకాలు జరుపుతూ ట్రాక్టర్ల ద్వారా చిన్నకోడూర్ మండలం అనంతసాగర్ గ్రామ శివారులోని రాజీవ్ రహదారి పక్కన ఉన్న ఒక హెూటల్ వెనుకభాగంలో గుట్టలు గుట్టలుగా ఇసుక నిల్వలు చేస్తున్నారు. ఇసుక నిల్వ చేసిన ప్రాంతం నుంచి రాత్రి లారీల ద్వారా పట్టణాలకు ఇసుక తరలిస్తూ గుత్తేదారులు సొమ్ము చేసుకుంటున్నారు. గుత్తేదారులకు అవినీతి అధికారులు సహకారం ఉండడంతో అక్రమ రవాణాకు అడ్డూ అదుపులేకుండా పోతోంది.

గ్రామ సేవకుడికి ట్రాక్టర్‌కు రూ.200

మోయతుమ్మెద వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలించడానికి ఇసుక మాపీయదారులు రెవెన్యూశాఖ గ్రామ సేవకుడికి ట్రాక్టర్ కు రూ.200 అందజేసి విలువైన ఇసుకను ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారని వినికిడి. గ్రామ సేవకుడు రెండోందలకు కక్కుర్తి పడుతుండడంతో ఇసుక మాఫియాదారులకు అడ్డూ అదుపులేకుండా పోతోందని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అనుమతులను తిరగరాస్తున్న ఇసుకసూరులు

ప్రభుత్వ అభివృద్ధి పనుల ఇసుక అవసరాల కోసం పలు వురు గుత్తేదారుల విజ్ఞప్తి మేరకు అధికారులు అనుమ తులను జారీ చేస్తున్నారు. అధికారులు అనుమతులు ఒక చోటకిస్తే.. వాటిని తిరగరాసి మరో చోటుకు ఇసు కను తరలిస్తున్నారు.అనుమతులను తిరగరాసిన పత్రాలను ఠాణాలో అందజేయడం.. వాటిని నిఖచ్చితంగా పరిశీలించకుండా ఇసుక మాపీయదారులకు సహకరించడం గమనార్హం.

ఇసుకాసురులకు కాసుల వర్షం

సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో అక్రమంగా తరలిపోతున్న ఇసుక మాఫియాదారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. నిత్యం 15 నుంచి 20 ట్రాక్టర్ల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిపోతుండడంతో భూగర్భ జలాలు పడిపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇసుక అక్రమ దందాను అడ్డుక్కోవాల్సిన స్థానిక అధికారులు మామూళ్లకు ఆశపడి ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోజుల తరబడి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అధికారులు బేఖాతరు చేయడంలో ఆంతర్యమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాను నియంత్రించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా ఉండడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

మోయతుమ్మెద వాగులో ఇసుకాసూరులు అడ్డగోలుగా రెచ్చిపోతున్నారు. రాత్రింభవళ్లు ఇసుకను ఇష్టారాజ్యంగా తోడేసుకుంటూ అక్రమంగా తరలిస్తున్నారు. కళ్ల ముందు నుంచి కోట్ల విలువ చేసే ఇసుక తరలిపోతున్నా అధికార యంత్రాంగం నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోంది. అవినీతికి పాల్పడే అధికారుల సహకారం ఉండడంతోనే అక్రమ రవాణా సాగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని కోరుతున్నారు.



అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తం



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్ పూర్ మండలాభివృద్ధే ధ్యేయంగా అందరం కలిసి పనిచేస్తామని ఎంపీపీ ఈర్ల దేవానంద్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండల పరిధిలోని గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలని కోరారు. సమావేశానికి పలు శాఖల అధికారులు గైర్హాజరవ్వడంపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకునేందుకు కలెక్టర్కు తీర్మానం పంపనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో జడ్పిటిసి గంగుల సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ దశరథ, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ నాయకత్వంలో దేశంలో అకృత్యాలు

- కార్పొరేట్లకు అండగా మోడీ విధానాలు
- సీపీఐ(ఎం) జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భూపాల్

నవ తెలంగాణ -మెదక్ టౌన్

కేంద్ర ప్రభుత్వం రెండోసారీ అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా అకృత్యాలను పెంచి పోషిస్తూ దేశానికి తీవ్ర నష్టం కలిగిస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భూపాల్ అన్నారు. శుక్రవారం మెదక్ ప్రజా సంఘాల కార్యాలయం కెవల్ కిషన్ భవనంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై భూపాల్ మాట్లాడుతూ హిందూ రాజ్యంగా చేయాలనే కుట్రతో నేడు



బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల మతాల మధ్య చిచ్చుపెడుతోందన్నారు. ఎవరైనా మేధావులు, ప్రజా నాయకులు ప్రశ్నిస్తుంటే దేశ ద్రోహం పేరుతో కుట్ర పూరిత కేసులు పెడుతూ జేలుకు పంపుతున్నారని మండిపడ్డారు. మొత్తం జాతీయ సంపదను కార్పొరేట్లకు ధరాదత్తం చేస్తూ అదానీ, అంబానీల ఆస్తులను లక్షల కోట్లకు పెంచి ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటు శక్తులకు, వ్యక్తులకు ధరాదత్తం చేయడమే ఇందుకు ఉదాహరణ అన్నారు. కరోనా కష్టకాలంలో అనేక మంది ఉపాధి కోల్పోతే వారికి ఉపాధి చూపించే పని చేయకుండా ఉన్న ఉపాధిని కూడా కోల్పోయేలా మోడీ విధానాలు ఉన్నాయన్నారు. ఈ మధ్య కాలంలో దేశంలోని వివిధ రాష్ట్రాలలో అధికారంలోకి బీజేపీ వచ్చినా వారి ఓట్ల శాతం తగ్గిందన్నారు. దేశ వ్యాప్తంగా కచ్చితంగా మోడీ విధానాలను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో కేసీఆర్ ఇచ్చిన్న ప్రతి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర వ్యాప్తంగా జన చైతన్య యాత్రలు నిర్వహిస్తూ ప్రజలకు ప్రభుత్వాల వైఫల్యాలను వివరించి.. వచ్చే ఎన్నికలలో బుద్ధి చెప్పాలని చేస్తున్న యాత్రలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నర్సమ్మ మల్లేశం, కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు, బలమని, సర్దార్, సంతోష్ , బాగయ్య తదితరులు నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్

నవ తెలంగాణ -కొండపాక

పదో తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) ముజామిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ నెల 3 నుండి 13వ తేదీ వరకు జరగనున్న పదో తరగతి పరీక్షలను జిల్లాలో నిర్వహించడంపై శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. పదో తరగతి వార్షిక పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు విధులను కేటాయించడం జరిగిందని, ఎడ్యుకేషన్, రెవెన్యూ, పోలీస్, మెడికల్ అండ్ హెల్త్, ఆర్టీసీ, ట్రాన్స్పోర్ట్, పోస్టల్, ఎలక్ట్రిసిటీ తదితర శాఖలు నిర్వహించాల్సిన విధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పదో తరగతిలో రెగ్యులర్ విద్యార్థులు 14186 మంది, ప్రయివేట్ విద్యార్థులు 07 మంది, మొత్తం 14193 మంది విద్యార్థులు, ఒకేషనల్ విద్యార్థులు 1459 మంది పరీక్ష రాయనున్నారని అన్నారు. ఇందుకు 84 రెగ్యులర్ పరీక్షా కేంద్రాలు (76 ప్రభుత్వ సంస్థలు, 08 ప్రయివేట్ సంస్థలు), 01 ప్రయివేట్ పరీక్షా కేంద్రా(01 ప్రయివేట్ సంస్థ)లను ఏర్పాటు చేశామన్నారు. 84 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 84 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 05 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 07 గురు రూట్ ఆఫీసర్లు, 07 గురు అడిషనల్ రూట్ ఆఫీసర్లను, ప్రతీ 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ చేస్తారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి మాస్ కాపీయింగ్ లేకుండా జిల్లాలో పదో తరగతి పరీక్షలను నిర్వహించాలన్నారు. అన్ని మండలాల మండల విద్యాశాఖ అధికారులు పరీక్ష కేంద్రాలను ముందస్తుగా తనిఖీ చేసి తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్తు, ఫర్నిచర్ చెక్ చేసుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రశ్న పత్రాలను పోలీస్ స్టేషన్లో స్టోర్ చేయడం, ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు, జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్‌లకు క్షేమంగా తరలించడం, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం, పరీక్ష సమయాల్లో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించడం, ఫ్లయింగ్ స్క్వాడ్స్ వెంట పరీక్ష కేంద్రాలను సందర్శించడం తదితర బందోబస్తు నిర్వహించాలన్నారు. ఆర్టీసీ వారు సమయానికి పరీక్ష కేంద్రాలకు బస్సులు నడపాలని, బస్సులలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉంచాలని, విద్యుత్ శాఖ వారు కోతలేని విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ఎండలతో విద్యార్థులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా పరీక్ష కేంద్రం వద్ద అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన అత్యవసర మందులను సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాయడానికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ లక్ష్మి, అడిషనల్ డీసీపీ మహేందర్, సెక్టోరల్ అధికారి రామస్వామి, అసిస్టెంట్ కమిషనర్ గవర్నమెంట్ ఎక్సమినేషన్స్ లక్ష్మయ్య, డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ , డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ దుర్గా ప్రసాద్, జిల్లా ఖజానాశాఖధికారి బాలరాజు, డిపిఆర్ఓ రవికుమార్, ఆర్టిసి ఏఎమ్. మహేశ్వరీ, పోస్టల్ అధికారి కరుణాకర్ రెడ్డి, విద్యుత్తు శాఖ అధికారి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అతివల రాణింపుతోనే గుర్తింపు



నవతెలంగాణ-అమీన్‌పూర్

అతివలు రాణిస్తేనే సమాజంలో తగిన గుర్తింపు వస్తుందని అమీన్‌పూర్ మున్సిపల్ కమిషనర్ సుజాత అన్నారు. పురపాలిక కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో మహిళలకు బహుమతులు సైతం అందించారు. మహిళలకు తగిన గౌరవం ఇస్తేనే ఆ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా మెరుగుపడుతుందని వివరించారు. ఆర్వో వెంకట రామయ్య వివిధ శాఖల అధికారులు, మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్అండ్‌వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ డిమాండ్

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

గ్రామ పంచాయతీ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్‌వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్అండ్‌వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి జీతాలను వెంటనే చెల్లించాలన్నారు. వేతనాలు లేకుండా కార్మికులు ఎలా బతకాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు ప్రతినెలా ఒకటో తారీకున జీతం తీసుకుంటారని, దళితులైన గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలల వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయితీ కార్మికులకు పీఆర్సీ అమలు చేయాలన్నారు. ఇన్సూరెన్స్ కల్పిస్తామని గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఇల్లు లేని పంచాయితీ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలన్నారు. ఇంటి స్థలం ఉన్న వారికి 5 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వదులుకొని వెంటనే వారికి ఇవ్వాల్సిన వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఈ నెల 13న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి ధర్నా కార్యక్రమంలో జిల్లాలో పంచాయితీ ఉద్యోగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాయూనియన్ నాయకులు ప్రభాకర్, అండాలు, వివిధ గ్రామాల పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ భరోసా



నవ తెలంగాణ-రాయపోల్

అధైర్య పడొద్దు అండగా ఉంటామని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన తలారి లక్ష్మయ్య గుండెపోటుతో గుండెపోటుతో మృతి చెందాడు. అలాగే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడు కుమ్మరి రామస్వామి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జడ్పిటిసి ఎల్.యాదగిరి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి గౌడ్, పరశురాములు, ప్రశాంత్, ప్రవీణ్, భాను ప్రసాద్, కుమార్, అర్జున్ పాల్గొన్నారు.

సర్వ సభ్య సమావేశాన్ని బహిష్కరించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల సర్వ సభ్య సమావేశాన్ని ప్రజాప్రతినిధులు బహిష్కరించారు. ఐతే మండల సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం 2 గంటలకు మొదలు కావాల్సి ఉండగా ముందుగా సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు అందరూ హాజరయ్యారు. అధికారుల రాకకోసం గంటల తరబడి వేచి చూశారు. తమ సమస్యలను చెప్పుకుందామని వస్తే అధికారులు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు శాఖలకు సంబంధించి 17 మంది అధికారులు రావాల్సి ఉండగా కేవలం 7 శాఖల అధికారులు హాజరయ్యారు. అధికారులు గైర్హాజరు కావడంతో సభలో ప్రజాప్రతినిధులు తాము ఈ సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని ప్రకటించారు. సభ ప్రారంభంలో చికోడ్ ఎంపీటీసీ లచ్చమ్మగారి రామ్ రెడ్డి, పోతరెడ్డిపేట ఎంపీటీసీ చంద్రసాగర్,పెద్దగుండవెల్లి సద్ది రాజిరెడ్డి, ఏనగుర్తి గుండా శంకర్ లతో పాటు పలు గ్రామాల సర్పంచ్లు తాము ఎన్నికైన నుంచీ గ్రామంలో సమస్యలను వివరించారు. తాము గ్రామస్తులకు ఎం సమాధానం చెప్పాలో తెలియడం లేదన్నారు. గ్రామాల్లో చేసే పనులకు ఏదైనా ఆటంకాలు జరిగితే అధికారులకు పలుమార్లు ఫోన్లో సమాచారం ఇచ్చిన సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రతి సమావేశంలో ఇలాగే జరుగుతున్నా అధికారులు మాత్రం చేస్తామని హామీ ఇవ్వడం తప్ప ఏనాడు కలిసి పని చేసింది లేదన్నారు. అధికారులు లేని కారణంగా ప్రజా ప్రతినిధులు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజా ప్రతినిధులు వారి గోడును వెళ్ళబోసుకున్నారు. అధికారుల పనితీరుపై జిల్లా కలెక్టర్, జిల్లా సీఈవోకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ తమ గోడు చూసి తమకు న్యాయం చేయాలని కోరారు.. అంతకుముందు సభలో చీకోడ్ ఎంపిటిసి రామిరెడ్డి వివిధ పాఠశాలలకు నాసిరకపు బియ్యం, రిపాలిష్ రాళ్ళు వస్తున్న అధికారులూ చూసి చూడనట్లు వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు నాసిరకం భోజనం తిని ప్రమాద భారిన పడితే బాధ్యులెవరు అని ప్రశ్నించారు. గ్రామాల్లో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని సేకరించి సభలో ఎంపీపీ, ఎంపీడీఓ, ఎమ్మార్వో, సివిల్ సప్లై అధికారి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకపోగా తమకేం సంబంధం లేదని, ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్తామని అన్నారు.



సావిత్రీబాయి స్ఫూర్తితో ఉద్యమించాలి


ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్ పిలుపు

నవతెలంగాణ-సంగారెడ్డి



సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమాలు బాట పట్టాలని ఎస్ఎఫ్ఐ-కెవిపిఎస్ సంఘాలు పిలుపునిచ్చాయి. భారత విద్యార్థి ఫెడరేషన్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్, ఎస్.ఎఫ్.ఐ.జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమాలు చేసి హక్కులను కాపాడుకోవాలన్నారు. సావిత్రీబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని అన్నారు. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. కులమత భేదాలకు అతీతంగా సమాజ మార్పు కోసం కృషి చేశారన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందన్నారు. తన భర్త మహాత్మా జ్యోతిబాపూలేతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారన్నారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారని గుర్తు చేశారు. సావిత్రీబాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, శివకుమార్, కళాశాల కమిటీ ఎస్.ఎఫ్.ఐ. నాయకులు నర్సింలు, కార్తీక్, సందీప్, నందీశ్వర్, వీరేష్, అనిల్, ప్రభాకర్, మహేష్, రామకృష్ణ, లోకేష్ ఉన్నారు.

మాణిక్‌రెడ్డిను గెలిపించాలి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాపన్న గారి మాణిక్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం స్థానిక లచ్చపేట ఆదర్శ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు మొదట పీఆర్సీ వర్తించేందుకు జరిపిన పోరాటం దగ్గర నుంచి బదిలీలు పదోన్నతుల కోసం ఎన్నో సార్లు డీఎస్ఈ ముట్టడికి పిలుపు ఇవ్వడం,సమస్యల సాధన కోసం ఎన్నో ప్రాతినిధ్యాలు చేయడం పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం టీఎస్ ఎంఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొండయ్య మాట్లాడుతూ మోడల్ స్కూల్ వ్యవస్థలో అనేక పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కారం అయ్యాయని, బదిలీలు ప్రమోషన్స్ కూడా సాధించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని దానికి ప్రభుత్వాన్ని ప్రశ్నించే, పోరాడే నాయకుడు మానిక్ రెడ్డి గారికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు భాస్కర్ గారు, దుబ్బాక టీఎస్ యుటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి. శ్రీను ఉపాధ్యాయులు శంకర్, సోమయ్య రాజేశ్వరి, అనురాధ, దివాకరరెడ్డి,షహీన,శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా న్యాయమూర్తుల దినోత్సవం

నవ తెలంగాణ- గజ్వేల్

అంతర్జాతీయ మహిళా న్యాయమూర్తుల దినోత్సవం సందర్భంగా మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ కోర్టు ఆవరణంలో ఘనంగా నిర్వహిచారు. శుక్రవారం అదనపు ప్రిన్సిపల్ సివిల్ జెడ్జ్ ప్రియాంక మాట్లాడుతూ న్యాయవ్యవస్థ, సంస్థలో నిర్వాహక నాయకత్వ స్థాయిలో మహిళల అభివృద్ధికి తగిన సమర్ధవంతమైన వ్యూహాలు చేయాలన్నారు. ప్రణాళికలను అభివృద్ధి చేయడానికి అమలు చేయడానికి కృషి చేయాలన్నారు. న్యాయవ్యవస్థలో మహిళలు న్యాయస్థానాలు తమ పౌరులకు ప్రాతినిధ్యం వహించేలా చేయడం ఆందోళనలను పరిష్కరించడం మంచి తీర్పులు ఇవ్వడంలో కీలకం న్యాయవ్యవస్థలో మహిళల ఉనికి న్యాయస్థానాల చట్టబద్ధతను పెంచుతుందన్నారు. న్యాయం కోరుకునే వారికి వారు బహిరంగంగా అందుబాటులో ఉన్నారని చెప్పే శక్తివంతమైన సందేశాన్ని పంపుతుందని అన్నారు. ఈ సందర్భంగా మండల్ లీగల్ సర్వీస్ కమిటీ వారు అదనపు ప్రిన్సిపల్ సివిల్ జెడ్జ్ శ్రీమతి ప్రియాంక ఘనంగా సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పార్థసారథిరాజు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు, న్యాయవాదులు నర్సింలు,ప్రశాంత్, నర్సింహాచారి, ప్రియాంక, యాదగిరి,పరమేశ్వర్ ,స్వామి, మండల్ లీగల్ సర్వీస్ సిబంది నర్సింహ్మాచారి కోర్టు సిబంది తదితరులు పాల్గొన్నారు.



స్థానికేతర ఎమ్మెల్యేతో జనగామ ప్రజలకు అన్యాయం

నవతెలంగాణ-కొమురవెల్లి

స్థానికేతరుడైన ఎమ్మెల్యేతో జనగామ ప్రజలకు రెండు పర్యాయాలు అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర పీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొమురవెల్లి మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హత్ సేహత్ జోడో అభియాన్ యాత్ర ప్రారంభించారు. మండలంలోని కొమురవెల్లి రసులాబాద్, అయినాపూర్, గురువన్నపేట, పోసాన్ పల్లి, రాంసాగర్ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో స్థానికేతరుడైన నాయకుడు ఎమ్మెల్యేగా గెలవడంతో నియోజిక వర్గం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి భూకబ్జాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు డబ్బులు తీసుకుని పదవులు ఇచ్చాడని, అధికారులు పైసలిస్తేనే పోస్టింగులు దక్కుతున్నాయని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్, పంటలకు ప్రభుత్వ మద్దతు ధర కల్పిస్తుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వల్లాద్రి అంజిరెడ్డి, కొమ్ము నర్సింగరావు, ఉడుముల భాస్కర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, లింగంపల్లి కనుకరాజు,జంగని రవి, తురాయి నవీన్ గౌడ్, ఏర్పుల కృష్ణ, శ్రీకాంత్, వంగ కృష్ణరెడ్డి,మల్లం బాలయ్య, మల్లం శేఖర్, కాయిత మోహన్ రెడ్డి, బ్రహ్మాండలపల్లి చంద్రం,బుడిగే ఐలేని గౌడ్,స్వామిరెడ్డి, జనాగం శ్రీకాంత్, దాసరి కిషన్, రాజశేఖర్ ,నరసింహులు, ఎసీ రెడ్డి మల్లారెడ్డి, శ్రీనివాస్, బద్దీ రాజు, గీస రాజయ్య,మల్లం శేఖర్, పలు గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



13న శనిగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-చేర్యాల: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈ నెల 13 న శనిగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు చేర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వంగ చంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రంలో సోమ, మంగళ ,బుధ వారాల్లో కొనుగోలు చేస్తారని,తేమ శాతం12 కు మించకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి మార్కెట్ కు తీసుకువచ్చి రూ.5335 మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శనివారం 11 మార్చి 2023

రాష్ట్రంలో రాబోయేది డబుల్ ఇంజిన్ సర్కారే..



నవతెలంగాణ-న్యాల్‌కల్

రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది డబుల్ ఇంజిన్ సర్కారే అని మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకట స్వామి అన్నారు. జహీరాబాద్‌లోని ఓ వివాహ వేడుకకు హాజరైన సందర్భంగా న్యాల్‌కల్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మల్లేష్ గంగ్వార్ ఆధ్వర్యంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సంద ర్భం గా వివేక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో త్వరలో డబుల్ ఇంజన్ సర్కార్ రాబోతుందన్నారు. ప్రజలు ఈసారి బీజేపీకి ఓటు వేసి.. కేసీఆర్ కుటుంబ పాలనకు స్వస్తి పలకాలన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాల్టీకి చెందిన స్వర్గీయ మల్లేపల్లి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు పీఏసీఎస్ చైర్మెన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో తెల్లాపూర్ మున్సిపాల్టీలోని హుడా కమాన్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా వచ్చి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల అవసరం ఎంతైనా ఉందన్నారు. మల్లేపల్లి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు బుచ్చిరెడ్డి ప్రతి సంవత్సరం పేద ప్రజల కోసం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రతీ ఒక్కరు ఉన్నంతలో పేద ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమిరెడ్డి నాయకులు దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, శ్రీశైలం యాదవ్, లచ్చిరాం, నాగరాజ్, ఉమేష్, నాగిరెడ్డి, దయాకర్ రెడ్డి, సాగర్, శ్రీకాంత్, ఇంద్రారెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.



సోలక్‌పల్లిని సందర్శించిన ఆర్డీవో నగేష్

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని సోలక్‌పల్లి గ్రామాన్ని సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి మెంచు నగేష్ శుక్రవారం సందర్శించారు. గ్రామంలోని సర్వే నంబర్ ఒకటికి సంబంధించిన భూముల్లో హెూమ్ స్టేడ్ ఆక్ట్ 1976 కింద ఇళ్ల స్థలాల సర్టిఫికెట్లు, స్థానిక బుడగ జంగం వర్గాల వారికి అందించిన విషయమై విచారణ జరిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి బుడగ జంగం ప్రతినిధులు గతంలో తీసుకురావడంతో శుక్రవారం ఆర్డిఓ నగేష్ హెూం స్టేట్ యాక్ట్ కిందట ఇచ్చిన సర్టిఫికెట్ విషయమై ఆరా తీశారు. ఆర్డీవో వెంట జిన్నారం మండల తాసిల్దార్ దశరథ్ సింగ్ రాథోడ్ ఉన్నారు.



చిరుధాన్యాలతో వంటకాల పోటీలు

నవతెలంగాణ-సదాశివపేట

పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మూడోరోజైన శుక్రవారం సదాశివపేట మున్సిపల్ కార్యాలయంలో పట్టణ మహిళలకు చిరుధాన్యాలతో తయారుచేసిన వివిధ రకాల వంటకాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో వీరమని, జానీ, కల్పనా, పద్మ, సువర్ణ, షోభాతారా, కిరణ్మయి, అన్న పూర్ణ మంచి వంటకాలు చేసి విజేతలుగా నిలిచారు. వారోత్స వాల్లో భాగంగా నేడు(శనివారం) 'మహిళా హక్కులు', న్యాయం, బాల్యవివాహాలపై నిపుణులతో చర్చా కార్యక్రమం ఉంటుందని.. పట్టణ మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలని అధికారులు కోరారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న జెడ్పీటీసీ

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో శుక్రవారం జరిగిన వివిధ శుభకార్యాల్లో మొగుడంపల్లి జెడ్పీటీసీ అరుణ విజయ మోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. శేకాపూర్ గ్రామ డీలర్ విజేందర్ రెడ్డి కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మొగుడంపల్లి మండలం సజ్జారావుపేట్ తాండా సర్పంచ్ శంకర్ తమ్ముడి కొడుకు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ నారాయణ యాదవ్, చందర్ పవార్, సుభాష్ పవార్, సంజీవ్ కుమార్, మాధు చవాన్ తదితులు పాల్గొన్నారు.



అశోక్ యాదవ్ దాతృత్వం

నవతెలంగాణ-న్యాల్‌కల్

అనాథ పిల్లలకు విద్యా సామగ్రి కోసం ఆర్థిక సాయాన్ని అందజేసి చాల్కి గ్రామానికి చెందిన శ్రీ సాయిబాబా ఫర్టిలైజర్ యజమాని అశోక్ యాదవ్ దాతృత్వాన్ని చాటుకున్నాడు. చాల్కి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న అనాథ పిల్లలకు విద్యా సామగ్రి కోసం రూ.11,000ను ఆయన విరాళంగా అందజేశారు. ఇందుకు సంబంధించిన చెక్కును ప్రధానోపాధ్యాయులు మీనా కుమారికి శుక్రవారం అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు అశోక్ యాదవ్‌ను అభినం దించారు. కాగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని అశోక్ తెలిపారు. ఉపాధ్యాయులు మణికుమార్, సాయిలు, బాల్‌రెడ్డి, విద్యార్థులు ఉన్నారు.



దత్తగిరి ఆశ్రమాన్ని సందర్శించిన పులి మామిడి రాజు

నవతెలంగాణ-సదాశివాపేట

జహీరాబాద్ నియోజకవర్గంలోని బర్దిపూర్‌లో గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని సదాశివపేట 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి రాజు శుక్రవారం దర్శించుకుని.. మహా శివలింగానికి ఆలయ పీఠాధిపతుల చేతుల మీదుగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమం పీఠాధిపతి మాట్లాడుతూ.. పులిమామిడి రాజు ఎంతో ఆధ్యాత్మిక భావం కలిగి.. ఇప్పటివరకు ఎన్నో గుడి గోపురాల నిర్మాణాలకు, ఇక్కడి ఆశ్రమానికి కూడా ఎన్నోసార్లు అన్నదాన కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. దత్తాత్రేయుడి ఆశీస్సులతో ఆయన జీవితంలో అనుకున్న కార్యసిద్ధి జరుగుతుందన్నారు.

టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని కంకోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాయి ఫార్మా పరిశ్రమ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పిరంగుల గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 9866683074నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

మహిళా విద్యావ్యాప్తికి సావిత్రిబాయి పూలే కృషి ఎనలేనిది

- మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలు నిర్మించి.. విద్యావ్యాప్తి
- బడుగు వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన కృషి ఆదర్శనీయం
- పలువురు నాయకుల ప్రశంసలు
- ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాలు











నవతెలంగాణ-హత్నూర

కుల, మతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడుస్తూ.. మహిళా విద్యావ్యాప్తి కోసం అహర్నిషలు కృషి చేసిన సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. భర్త ప్రోత్సాహంతో చదువు నేర్చుకుని.. అట్టడుగు మహిళలకూ చదువు నేర్పించాలనే లక్ష్యంతో సొంతంగా పాఠశాలలు ప్రారంభించి.. విద్యాబోధన చేసిన మహనీయురాలు సావిత్రిబాయి అని కొనియాడారు. శుక్రవారం రోజున జిల్లా వ్యాప్తంగా సావిత్రిబాయి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

హత్నూర మండలంలోని గుండ్లమాచ్‌నూర్ గ్రామంలో సావిత్రి బాయి చిత్ర పటానికి పూలమాల వేసిన ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా సమత సైనికుల రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయమోళ్ల నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ.. అక్షరాలు తెలియని కుటుంబంలో పుట్టి.. మహాత్మ జ్యోతిరావు పూలే దగ్గర విద్యను అభ్యసించి మహిళల కోసం పాఠశాలను ప్రారంభించి ఎంతోమందికి సావిత్రి బాయి విద్యను అందించిందన్నారు. పెత్తందారులను ఎదిరించి వీర వనితల చదువును పంచిన చదువుల తల్లి అని కొనియాడారు. గ్రామ ఉపాధ్యక్షులు ఎస్.కృష్ణ, దానోళ్ల శివయ్య, సాయి, నరేష్, మహిళలు ఎస్.దేవమ్మ నిర్మల, శోభ, ప్రవళిక, చంద్రకళ, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్ : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో మండలంలోని గంగారం గ్రామంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యప డుతుందని నమ్మి.. పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాంచందర్, సీఐటీయూ మండల నాయకులు బాబురావు, కేవీపీఎస్ మండల నాయకులు సొలమోన్, ఎల్లేష్, నాగేందర్, అనిల్, ప్రమోద్, రమేష్, ఆనంద్ తదితరులున్నారు.

సదాశివపేట : జిల్లా కేంద్రంలోని ముదిరాజ్ సంఘ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి సదాశివపేట 12వ వార్డు కౌన్సిలర్ పులి మామిడి రాజు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ కుటుం బంలో జన్మించిన సావిత్రిబాయి పూలే.. ఎన్నో కష్టాలను ఎదుర్కొని భర్త జ్యోతిరావు పూలేతో కలిసి చదువుకొని ఉపాధ్యాయురాలుగా మహిళా విద్యా వ్యాప్తికి ఎంతో కృషి చేసిందన్నారు. గొప్ప సంఘసంస్కర్తగా, రచయితగా దళిత అనాగరిక వర్గాలకు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఎన్నో సేవలు అందించారని కొనియాడారు.నేటితరం ఆడపిల్లలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

నారాయణఖేడ్ : కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు మాట్లాడుతూ.. భర్త జ్యోతిభాపూలే ప్రోత్సహంతో విద్యను నేర్చుకుని.. అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకొనేందుకు సావిత్రిబాయి పూలే పాఠశాలలు సైతం ప్రారంభించారన్నారు. ఆమె విప్లవ ప్రసంగాలు ఆనాటి మహిళల్లో ఎందరికో స్ఫూర్తిని కలిగించాయన్నారు. 1897లో పూణె నగరంలో ప్లేగు వ్యాధి ప్రబలిపోవడంతో కొన్నివేలమంది ప్రజలు చనిపో యిన సమయంలో దళితవాడల్లో రోగగ్రస్తులకు సేవ చేయడానికి సావిత్రిబాయి నిశ్చయించుకున్నారన్నారు. గ్రామాలకు తక్షణం వైద్యసహాయం అందించాలని ప్రభు త్వంపై ఒత్తిడి తెచ్చి.. ప్రజలకు వైద్యసహాయం అందేలా చూశారన్నారు. అయితే అదే ప్లేగు వ్యాధి సోకి మార్చి 10, 1897న ఆమె మృతి చెందం విషాదకరమన్నారు. ప్రతీ ఒక్కరూ సావిత్రిబాయి పూలే ఆశయాల కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కేవీపీఎస్ జిల్లా కమిటి సభ్యులు నర్సాపూర్ శంకర్, సామాజిక మహిళల నాయకులు ప్రశాం తి, సావిత్రమ్మ, నాయకులు సంజీవులు, రాజ్, సుధాకర్, పండరి తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : అందోల్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రాధిక, ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ్, కుమార్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

జోగిపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ డిబి.నాగభూషణం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత పొట్టిగల్ల మోహన్, సునీల్ , యాదగిరి, నర్సింలు , సత్యనారాయణ, రాములు , బాలరాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఎమ్మెల్యే పరామర్శ





నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన సిర్గాపూర్ గ్రామానికి చెందిన గంగారాం కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి శుక్రవారం గంగారం ఇంటికి వెళ్ళి పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలు తెలుసుకుని.. ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు.

అనంతరం ఇటీవల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ ముందు స్థలంలో ఉన్న చిన్న చిన్న దుకాణ సముదాయాలను అభివృద్ధి పనుల్లో భాగంగా తొలగించగా.. ఆ స్థలాలను కోల్పోయిన బాధితులు ఎమ్మెల్యేను కలిసి సాయం చేయాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి.. దుకాణాల్లో గల సామగ్రి పాడు కాకుండా సామగ్రి తీసుకునే వెసులుబాటు కల్పించాలని స్థానిక అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. దీంతో ఎమ్మెల్యేకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఎంపీపీ జార మహిపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవ రావు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రావు, ఎంబీఆర్ సేన అధ్యక్షులు కిరణ్‌రావు పాటిల్, నాయకులు బాబు, ఎస్టి సెల్ అధ్యక్షులు నారాయణ నాయక్, నాయకులు బాబు, దుకాణాల బాధ్యులు మంగళి సురేందర్, శివ, చాకలి శంకర్, లింగయ్య, ఖాజామియ, యూసుఫ్ సాబ్, ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు.

నేషనల్ యూత్ వాలంటీర్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

నెహ్రూ యువ కేంద్రం సంగారెడ్డి జిల్లాలో పనిచేయడానికి నేషనల్ యూత్ వాలంటీర్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ ఆఫీసర్ ఎం.రంజిత్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర సంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో 2023-24 ఏడాదికి నేషనల్ యూత్ వాలంటీర్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నామన్నారు. 01-04-2023 నాటికి 18 నుంచి 29 ఏండ్ల మధ్య వయస్కులు అర్హులన్నారు. ప్రస్తుతం చదువు తున్న వాళ్ళు, ఉద్యోగం చేస్తున్నవారు అనర్హులన్నారు. ఇది స్వచ్ఛంద సేవ మాత్రమేనని, ప్రభుత్వ ఉద్యోగం కాదన్నారు .ఎంపికైన వాలంటీర్లకు నెలకు ఐదు వేల(5000) గౌరవ వేతనం ఉంటుందన్నారు. ఎంపికైన వాలంటీర్లు కొత్త యువజన సంఘాలు ఏర్పాటు చేయడం, యాక్టివ్ చేయడం, క్రీడలు ఆరోగ్యం, అక్షరాస్యత, పారిశుద్ధ్యం, డిజిటల్ ఇండియా, ఇతర సామాజిక అంశాలపై యువతను చైతన్య పరచి పలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అభ్యర్థులు పదో తరగతి పాసై ఉండాలనీ, ఉన్నత విద్య, కంప్యూటర్ పై పరిజ్ఞానం మరియు ట్విట్టర్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, డాక్యుమెంటేషన్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ , ఎన్‌సిసి వాలంటీర్లకు, నెహ్రూ యువ కేంద్ర సంగారెడ్డి అనుబంధ యువజన సంఘం సభ్యులకు, యువతి మండలి యువతులకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తారన్నారు. అభ్యర్థులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతా ఉండి ఆధార్ తో అనుసంధానమై ఉండాలని, మొబైల్ ఫోన్లో వీడియో మేకింగ్, వీడియో ఎడిటింగ్ కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అభ్యర్థులు సంగారెడ్డి జిల్లా వాసులై ఉండాలన్నారు. ఆన్లైన్ ద్వారా www.nyks.in వెబ్సైట్లో దరఖాస్తు చేయవచ్చని లేదా వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకో వచ్చని తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 24లోపు దరఖాస్తు చేసుకోవాలని..మరిన్ని వివరాలకు 96508898928 /9963056730 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఆరోగ్యవంతమైన దేశం కావాలి



నవతెలంగాణ-రామచంద్రాపురం

ఆరోగ్యవంతమైన దేశం కోసం మహిళలు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యవంతంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని భేల్ సంస్థ యాజమాన్యం అన్నారు. కంపెనీ సీఎండీ నలిన్ సింగాల్ ఆధ్వర్యంలో భేల్ సంస్థలో మహిళలకు సాధికారత కల్పించేందుకుగాను ఢిల్లీలోని కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భేల్ అధికారులు దేశంలోని భేల్ యూనిట్లలో పని చేస్తున్న మహిళలకు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించే విధంగా ఏర్పాట్లు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకుగాను సంస్థ అన్ని విధాల సహకరిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రేణుక ఉపేందర్ సింగ్, చంద్రిక కౌశిక్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమాన్ని రామ చంద్రాపురం భేల్ కంపెనీకి చెందిన మహిళలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్షంగా వీక్షించారు.

పేదింటి పెండ్లికి నీలం మధు సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని ఊట్ల గ్రామానికి చెందిన చాకలి సత్యనారాయణ కూతురు ప్రియాంక వివాహనికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ పుస్తె మెట్టలు సాయంగా అందించారు. ఊట్ల ఎన్ఎంఆర్ యువసేన కార్యాలయంలో శుక్రవారం సదరు సాయాన్ని ఎన్ఎంఆర్ ప్రతినిదులు అందించారు. ఈ కార్యక్రమం ఎన్ఎంఆర్ యువసేన నాయకులు బొగురుసత్యనారాయణ, బొగురు మల్లేష్, పూజారి శ్రీను విరబోయిన సాయి,వనం లక్ష్మన్ యాదవ్, జుర్రు శ్రీశైలం యాదవ్, వనం పోచయ్య సుంకరబోయిన మహేశ్, దొమ్మ అక్షయ్,నీరుడి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

14న దాడిగూడెంలో నియోజక వర్గ క్రికెట్ టోర్నీ..

ఈనెల 14న దాడిగూడెం గ్రామం లో పఠాన్చేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నీ ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నీ కి నీలం మధు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.33,333లు, రెండో బహుమతిగా రూ.22,222లు, మూడవ బహుమతిగా రూ.11,111 అందిస్తారన్నారు. పెద్ద ఎత్తున క్రీడాకారులు, క్రీడా జట్లు హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

మాణిక్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి





నవతెలంగాణ-పటాన్‌చెరు, సదాశివపేట

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి పాపన్నగారి మాణిక్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జ్ఞాన మంజరీ, ప్రధాన కార్యదర్శి బి. సాయిలు వేర్వేరు కార్యక్రమాల్లో ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పటాన్చెరు మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో జ్ఞాన మంజరీ, సదాశివపేట మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జీఎన్‌హెచ్‌ఎస్, ఆర్ఎంహెచ్ఎస్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ సదాశివపేట, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ సదాశివపేటలో సాయిలు వేర్వేరుగా శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యూటీఎఫ్ అనేక పోరాటాలు చేసిందన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి అందరికీ పాత పింఛన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను రీ షెడ్యూల్ చేసి, ప్రారంభించాలని కోరారు. శాసన మండలిలో ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడే గొంతుక కావాలంటే మాణిక్ రెడ్డిని గెలిపించాలని.. తద్వారా ఉపాధ్యాయ సమస్యలు టీఎస్ యుటిఎఫ్ ద్వారానే పరిష్కారం అవుతాయన్నారు. ఈనెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో మాణిక్యరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పటాన్‌చెరులో టీఎస్‌యూ టీఎఫ్ జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు పటాన్చెరు మండల అధ్య క్ష, కార్యదర్శులు ఏసు పాదం, ప్రభాకర్, సదాశివపేటలో జిల్లా కార్యదర్శి బి. సాయితేజ నాయకులు బలరాం, బాల రాజు ఎం.జ్యోతి, సంజీవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవలే వాసవి క్లబ్ లక్ష్యం



నవతెలంగాణ-సదాశివపేట

నిస్వార్థ సేవలే వాసవి క్లబ్ లక్ష్యమని జిల్లా గవర్నర్ రామారావు అన్నారు. సదాశివపేట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మందిరంలో 25 వసంతాల వేడుకలను వాసవి క్లబ్ అధ్యక్షులు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గవర్నర్ మానేపల్లి రామారావు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ చందాశ్రీధర్, తెలంగాణ ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ తోపాజీ అనంత కిషన్ తదితరులు హాజరై ముందుగా వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 2023 సంవత్సరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొని.. కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా బుగ్గారపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బాసెట్టి పాండురంగం, ట్రెజరర్‌గా బుస భరత్ ఎన్నికయ్యారు. అనంతరం రామారావు మాట్లాడుతూ.. వాసవి క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో 2000 క్లబ్స్ ద్వారా 20 కోట్ల సేవా కార్యక్రమములు చేపట్టిందన్నారు. ప్రతీ సంవత్సరం సరస్వతి పథకం ద్వారా స్కాలర్ షిప్స్, 2లక్షల నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నదన్నారు. నూతన కార్యవర్గ సభ్యులు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ.. అమ్మకు గౌరవం లాంటి కార్యక్రమాల్లో పాల్గొని క్లబ్ అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. చందా శ్రీధర్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ.. క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వాసవి క్లబ్ సభ్యుల ప్రయోజనం కోసం సభ్యులుగా చేరాలని కోరారు. పట్టణంలో ఆర్యవైశ్యులు మగవారికి దీటుగా ఆడవారు కూడా ముందుకొచ్చి సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు వనిత క్లబ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ.. వైశ్యుల సంక్షేమం కొరకు ఎలాంటి పోరాటమైనా సిద్ధమన్నారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు పురం రజిని మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పుల్లూరు ప్రకాష్ ఇంటర్నేషనల్ క్లబ్ కోశాధికారి, గౌరవ అధ్యక్షులు కోడూరి అంజయ్య, అధ్యక్షులు మాశెట్టి ప్రకాశం, ఆలయ కమిటీ అధ్యక్షులు అనుముల సాయి రాజ్, మల్లికార్జున శంకర్, యువజన సంఘం అధ్యక్షులు దిడిగె నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ





నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో స్వయం పరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యహరించి.. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో డిఈఓగా వైష్ణవి, ఎంఈఓగా అఖిల్ రామ్, ప్రధానోపాధ్యాయులుగా అజయ్ కుమార్, కరస్పాండెంట్‌గా అభినంద, ఉపాధ్యాయులుగా అర్జున్, అక్షయ్, శబరిగిరి, సాత్విక్‌లు వ్యహరించారు. అనంతరం స్కూల్ కరెస్పాండెంట్ ఆనందం, ప్రధానోపాధ్యాయులు శ్రీహరి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో సంతోషం ఉంటుందన్నారు. అలానే ఉపాధ్యాయులతో చెప్పిన విషయాలన్నీ కూడా వారి తల్లిదండ్రుల కంటే ఎక్కువ విషయాలు ఉపాధ్యాయుల దగ్గరనే పిల్లలు నేర్చుకోవచ్చని.. వారి అనుభవాలను తోటి విద్యార్థులకు తెలియజేశారు. అలానే బెస్ట్ ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు శంకర్, రమేష్, స్వాతి, రాంసింగ్, లావణ్య, స్వప్న, శిరీష తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈఓగా శివ, ఎంఈఓగా చరణ్, హెచ్‌ఎంగా సుప్రియలు వ్యహరించారు. నేటి విద్యార్థులనే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సఫియ సుల్తానా అన్నారు. ఉపాధ్యాయులు నటరాజ్, జ్యోతి, విద్యార్థులు ఉన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం




మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ-టేక్మాల్ : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ అన్నారు. టేక్మాల్ బస్టాండ్ ఆవరణంలోని ఫోటో ఫన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఆయన కుమార్తె త్రిషతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి కాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంతో ప్రతిరోజూ స్వచ్ఛమైన తాగునీటిని అందించనున్నట్లు తెలిపారు. అనంతరం దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు మాజహర్, నాయకులు సత్యనారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి, సంగమేశ్వర్ గౌడ్, కిషోర్, పాపయ్య,సాగర్ తదితరులు ఉన్నారు.

3

నవతెలంగాణ

మెదక్



శనివారం 11 మార్చి 2023

పేదింటి వధువుల పుస్తెమట్టెలు అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గంలోని పేదింటి వధువుల వివాహాలకు బండారి గంగాధర్ పుస్తెమట్టెలు అందజేశారు. శుక్రవారం వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామానికి చెందిన రాములు ముత్యాలమ్మ దంపతుల కూతురు శ్యామల వివాహానికి శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవ రత్న అవార్డు గ్రహీత టీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్ పుస్తె మట్టెలు అందజేశారు. అదేవిధంగా రామాయపల్లి గ్రామానికి చెందిన విజయ అశోక్ దంపతుల కూతురు జయశ్రీ వివాహానికి, శివంపేట మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి భూమయ్య దంపతుల కూతురు దీపిక వివాహానికి, శివంపేట పట్టణానికి చెందిన మహేశ్వరి కూతురు వాణి వివాహానికి బండారి గంగాధర్ పుస్తె మట్టెలు అందజేశారు.

మట్టి అక్రమ రవాణా చేస్తున్న మూడు టిప్పర్ల సీజ్

- మట్టి రవాణాను అడ్డుకున్నందుకు దాడులు
- ఫారెస్టు అధికారుల దాడులు





నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మట్టి అక్రమ రవాణాను అడ్డుకున్నందుకు ఇరు వర్గాల మధ్య దాడులు జరగ్గా ఫారెస్టు అధికారులు మూడు టిప్పర్లను సీజ్ చేశారు. దాడికి పాల్పడిన వారిపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. మట్టి అక్రమ రవాణాపై అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించకపోవడంతోనే మట్టి రవాణాను అడ్డుకునేందుకు గ్రామస్థుల ప్రయత్నంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. వివరాల ప్రకారం కొండాపూర్ గ్రామ శివారులో ప్రభుత్వం పరిశ్రమల కోసం భూ సేకరణ చేపట్టింది. దాంతో పరిశ్రమల ఏర్పాటు చేపట్టడంతో మట్టి అవసరం కావడంతో కొందరు మట్టి మాఫియాగా మారి రాత్రి వేళల్లో అక్రమంగా ప్రభుత్వ భూముల నుంచి మట్టిని తరలిస్తున్నారు. ఇదంతా గత కొద్ది రోజులుగా జరుగుతుండడంతో ముప్పిరెడ్డిపల్లి, రంగాయిపల్లి, కోనాయిపల్లి గ్రామాలకు చెందిన గ్రామ ప్రజలు రాత్రి వేళల్లో అక్రమ మట్టి రవాణపై పోలీసులకు, రెవెన్యూ అధికారులకు, టీఎస్ఐఐసి అధికారులకు, ఫారెస్టు అధికారులకు అనేక సార్లు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు. అయినప్పటికి అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకుండా పోయినట్టు తెలిపారు. దాంతో ఏకంగా గ్రామస్థులంతా కలిసి మట్టి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు సిద్ధమయ్యారు. ఇలా అనేక సార్లు అడ్డుకుంటుండడంతో పలు మార్లు ఇరు వర్గాల మధ్య దాడులు చేసుకునే వరకు వెళ్లింది. రాత్రి సమయంలో పరస్పరం దాడులు కూడా జరిగినట్టు తెలిపారు. ఇదే విషయాన్ని 'నవతెలంగాణ' పత్రిక అనేక సార్లు వార్తలను కూడా ప్రచురించింది. అయినప్పటికి అధికారులలో స్పందన లేకుండా పోయింది. దాంతో వర్గాలుగా విడిపోయి దాడులకు పాల్పడేవరకు పరిస్థితి వెళ్లింది. కాగా గురువారం రాత్రి సమయంలో అక్రమంగా ఫారెస్టు నుంచి టిప్పర్ల ద్వార మట్టిని తరలిస్తున్నట్టు రంగాయిపల్లి గ్రామానికి చెందిన పెద్దబాల శ్రీనివాస్ ఫారెస్టు అధికారులకు, పోలీసుకలు సమాచారం ఇవ్వడంతో అధికారులు దారి చూపమనడంతో రవాణ వద్దకు తీసుకు వెళు తుండగా మట్టిని అక్రమంగా తరలిస్తున్న వ్యాపారులు కల్పించుకుని శ్రీనివాస్‌పై దాడులకు దిగడంతో శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దాంతో ఫారెస్టు అధికారులు మూడు టిప్పర్లను సీజ్ చేసి దండుపల్లిలోని ఫారెస్టు కార్యాలయానికి తరలించి సీజ్ చేసినట్టు ఫారెస్టు రెంజర్ మోహన్ తెలిపారు. అలాగే దాడిలో గాయాల పాలైన శ్రీనివాస్ మనోహరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. మట్టి అక్రమ రవాణా విషయంలో ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం ఇస్తున్నప్పటికి అధికారుల నుంచి స్పందన లేకపోవడంతోనే మట్టి అక్రమ రవాణా చేసే వ్యాపారులు పేట్రేగిపోతున్నారని సమాచారం ఇవ్వగానే దాడులు చేసే ఉంటే పరస్థితి ఇంతవరకు వచ్చి ఉండేది కాదని ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మట్టి అక్రమ రవాణా వ్యాపారంపై పూర్తి నిఘాను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

సేవే లక్ష్యంగా ముందుకు సాగుతాం : గోవర్ధన్ రెడ్డి బ్రదర్స్



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉపాధ్యాయిని, ఉద్యోగినిలను పీఆర్‌టీయూ సంఘం తరపున చౌటకూరి గోవర్ధన్ రెడ్డి బ్రదర్స్ సహకారంతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చౌటకూరి గోవర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానించడం కనీస బాధ్యత అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. అనంతరం చౌటకూరి గోవర్ధన్ రెడ్డి బ్రదర్స్‌కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు చౌటకూరి చంద్రశేఖర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యక్షుడు పీఆర్టీయూ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని రైతు వేదికలో పీఎం కిసాన్ 13వ విడత నగదు, ఈకేవైసీ గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని లేనిచో పీఎం కిసాన్ 13 విడత నగదుకు అనర్హులని వ్యవసాయ సహాయ సంచాలకులు వసంత సుగుణ రైతులకు తెలియజేశారు. అనంతరం పంట పొలాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంటలో అగ్గి తెగులు ఉధృతి అధికంగా ఉందని దీని నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ కావేరి, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



నవతెలంగాణ-టేక్మాల్

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మండల విద్యాధికారి నీలకంఠం అన్నారు. మండలంలోని బొడ్మాట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టెన్త్ పరీక్షలకు విద్యార్థులు ప్రణాళిక, పట్టుదలతో చదివి అనుకున్న మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థికీ ఏదో ఒక టాలెంట్ ఉండాలన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు పరీక్షలకు సంబంధించిన స్టేషనరీని అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిచ్చయ్య,గ్రామ సర్పంచ్ స్వరూప దశరథ్ గౌడ్, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు, శివశంకర్, ఇందిర, అర్చన,రాణి,రాధిక,గ్రామ పెద్దలు ఈశ్వరప్ప,రాజు గౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే వర్ధంతి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సావిత్రీబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిన్నలింగ్ మల్లికార్జున్‌గౌడ్ మాట్లాడుతూ నిమ్న వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన భారతీయ సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఆడబిడ్డల చదువుల కోసం అవిశ్రాంత కృషి చేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు ఫోరెన్స్, ఉపాధ్యాయులు లక్ష్మి, రమ, ఉమాదేవి, మంజుల, కళ్యాణి, శైలజ, సర్గల రాంలు, యాదిగిరి, అర్జున్, రమేష్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు దైవ సమానులు

ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-కౌడిపల్లి

విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ నేర్పే ఉపాధ్యాయులు దైవ సమానులను ఎమ్మెల్యే మదన్ రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన కౌడిపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో కేజీ టు పీజీ విద్య అందించాలని ఉద్దేశంతో మన ఊరు మనబడితో ఇంగ్లీష్ బోధన అందిస్తున్నామన్నారు. పాఠశాలలో బోరు, డైనింగ్ హాల్, వంటగది నిర్మాణంకు రూ.15 లక్షలు సొంత నిధులు అందజేస్తానన్నారు. రూ.50 లక్షలతో ఐదు తరగతి గదుల నిర్మాణంకు మంజూరు చేస్తామన్నారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, శివంపేట ఎంపీపీ హరికృష్ణ, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మన్సూర్, హెచ్ఎం లలితాదేవి, పాఠశాల చైర్మన్ జగన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహొత్సవాలు



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మల్లన్న, పోచమ్మ దేవాలయాల్లో శుక్రవారం మల్లన్న, పోచమ్మ విగ్రహలను వేద పండితుల మంత్రోత్సవాల మధ్య ఘనంగా ప్రతిష్టించారు. ఈ ప్రతిష్ట మహొత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహొత్సవాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శివకుమార్, గ్రామస్తులు శేఖర్, నర్సింలు తదితరులు ఉన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ- కొల్చారం

మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అలాగే సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీహరి, గౌడ సంఘం మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సంతోష్ రావు, పోతంశెట్టిపల్లి సర్పంచ్ గడ్డమీది నాగరాణి నరసింహులు, సీతారాం తండా సర్పంచ్ లంబాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ









నవతెలంగాణ -పాపన్నపేట

విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు విద్యాబోధన కావించడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. పాపన్నపేట మండలం నార్సింగి శ్రీ సాయి స్కూల్ లో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్‌గా హేమంత్, ప్రధానోపాధ్యాయులుగా చరణ్, డీఈవోగా సతీష్, ఎంఈవోగా రాము, ఉపాధ్యాయులుగా శ్రీహర్షిని, నిహారిక, సంకీర్తన, ప్రణయశ్రీ, త్రిపుర, సాయి కీర్తన, అభిలాష్, లక్ష్మణ్, సాయి చరణ్, శ్రీమాన్, అమేర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మహేష్, పాఠశాల యాజమాన్యం భాస్కర్, నరేష్,శివ, ఉపాధ్యాయ బృందం పర్యవేక్షించి విద్యార్థులను బహుమతులు అందజేశారు.

నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండలం వల్లబపూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వపరిపాలన పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా చింతకాయ అక్షిత ప్రధానోపాధ్యాయులుగా విగ్నేష్, ఉపాధ్యాయులుగా రాణి, శ్రావ్య, శిరీష, లుక్సానా, ఉస్మాన్, అలీ వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు మెతుకు పరమేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు నేపూరు సమత పర్యవేక్షించారు.

నవతెలంగాణ-నిజాంపేట : నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయురాలిగా సోఫియా నాజ్, మండల విద్యాధికారినిగా సాత్విక డిప్యూటీ విద్యాధికారిగా ప్రశాంత్ జిల్లా విద్యాధికారిగా వరుణ్ కుమార్ జిల్లా పరిషత్ సీఈఓగా పంజా అరవింద్ జిల్లా కలెక్టర్‌గా శశాంక్, సోషల్ టీచర్‌గా బండారి విజయ్ చరణ్ తదితరులు పాల్గొని విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస చారి, రవీందర్ రెడ్డి, రమేష్, దేవయ్య, ఇంకేసాఫ్ అలీ, రవి, సుచరిత రాణి, కవిత, రోజా పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తిలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తెలిపారు. ఒకరోజు విద్యార్థుల చేత ఉపాధ్యాయుల వృత్తిని కొనసాగించడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక రోజు ఉపాధ్యాయ పాత్ర పోషించిన వారిలో ప్రధానోపాధ్యాయురాలిగా రాజరాజేశ్వరి, ఎంఈఓగా స్పందన, డీఈఓగా ఆపిల్, ఆర్జెడిగా జీవా ఆంజనేయులు, మరి కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగారు . ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సిబ్బంది పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు కట్ల నరేందర్ వారి తండ్రి జ్ఞాపకార్థం బహుమతులు అందజేశారు. ఇదిలా ఉండగా, రామంతపూర్ తాండ ఎంపీపీలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నవీన్ తెలిపారు.

నవతెలంగాణ-రేగోడు : మండల కేంద్రమైన రేగోడులో ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కలెక్టర్‌గా విగ్నేష్, డీఈవోగా శివరాం, ప్రధానోపాధ్యాయుడిగా సాయికుమార్, ఉపాధ్యాయులుగా అంజలి, అపర్ణ, సానియా బేగం, మానస, నిహారిక, భవాని ,మురళి, బాల్రాజ్ ,ధనరాజ్, దత్తు ,వంశీ, వికాస్, రాహుల్ వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు.

ఐశ్వర్య చదువుకు ఆర్థిక సాయం అందిస్తా

- ఎంపీపీ మాసుల శ్రీనివాస్





నవతెలంగాణ-చేగుంట

ఐశ్వర్య నా కూతురుతో సమానమని, ఆమె చదువుకు కావలసిన ఆర్థిక సాయం అందిస్తానని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ భరోసా కల్పించారు. చేగుంట మండలం రెడ్డిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో నర్సాపూర్‌కు చెందిన నేనవత్ ఐశ్వర్య కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. పాఠశాలలో 10, 12వ విద్యార్థుల వీడుకోలు సమావేశానికి ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో నేనావత్ ఐశ్వర్య అమ్మ అనే పాట మీద నృత్యం చేస్తూ అమ్మ యొక్క గొప్పతనాన్ని వర్ణించడంతో కార్యక్రమంలో అంతా కన్నీరు మున్నీరయ్యారు. చిన్నతనంలోని అమ్మానాన్నను కోల్పోవడంతో ఆ బాధ నేను అనుభవించానని, అమ్మానాన్నలను బాధపెట్ట వద్దని ఆమె తెలిపారు. చిన్నతనంలోనే అమ్మ నాన్నను కోల్పోయానని కన్నీరు పెట్టుకోగా, అక్కడే వేదికపై ఉన్న ఎంపీపీ మాసుల శ్రీనివాస్ కన్నీరు పెట్టుకొని ఏడ్చారు. చిన్నతనంలో అమ్మానాన్నలు పోగొట్టుకున్నానని, వచ్చే బాధలు ఎలా ఉంటాయో తమకు తెలుసునని, పాఠశాలలో చదువుతున్న నేనావత్ ఐశ్వర్య నా కూతురుతో సమానమన్నారు. తనకు ఎవరు లేరని బాధపడద్దని, బాలిక చదువుకు, ఏ ఆర్థిక సహాయం అయినా తప్పక చేస్తానని, ఐశ్వర్య తన లక్ష్యాన్ని సాధించేంతవరకు తప్పకుండా ఆదుకుంటానని, కూతురుగా చూసుకుంటానని భరోసా కల్పించారు. డీసీడీఓ జ్యోతి తాను కూడా ఐశ్వర్యకు తన వంతు చదువుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానన్నారు, తనను అక్కున చేర్చుకొని అమ్మ నాన్న లేని లోటు , తన చదువుకు కావలసిన ఆర్థిక సాయం అందిస్తున్న ఎంపిపి మాసుల శ్రీనివాస్, జిల్లా అధికారి జ్యోతిలకు విద్యార్థి నేనావత్ ఐశ్వర్య, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,

మంచి ఆలోచన మనిషిని మారుస్తుంది

- కలెక్టర్ రాజర్షి షా
- వైభవంగా విగ్రహాల ప్రతిష్టాపన మహొత్సవాలు
- పాల్గొన్నఎమ్మెల్యే మదన్ రెడ్డి దంపతులు



నవతెలంగాణ-కౌడిపల్లి

దేవుడు ఒక్కడే కానీ మనిషి ఆలోచనలో మార్పు ఉంటుందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆలయాల నిర్మాణం విగ్రహాల ప్రతిష్టాపన చేయటం మంచి పరిణామమన్నారు. నూతనంగా నిర్మించిన ఆలయాల వద్ద మూడవ రోజు విగ్రహాల ప్రతిష్టాపన, హెూమం, తైలాభిషేకాలు, అన్నదానం,ఇతర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ దేవుడికి పూజ చేస్తే మంచి వాతావరణం ఉండటంతో మనిషిలో మార్పు వస్తుందన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి సొంత నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో, ఆలయాల నిర్మాణంతో శాంతియుత వాతావరణం నెలకొందన్నారు. మెదక్ జిల్లాపై రంగంపేట పీఠాధిపతి మాధవన సరస్వతి స్వామి కృప ఉండాలన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల క్షేమం కోసం దైవచింతన అవసరమన్నారు. ఇంకా పురాతన ఆలయాలు నిర్మించే పని ఉందని నెల రోజుల్లో వాటి నిర్మాణం కూడా పూర్తి చేస్తానన్నారు. ఒకేసారి నల్ల పోచమ్మ రేణుకా మాత, ఆంజనేయ స్వామి విగ్రహాల నిర్మాణంతో కౌడిపల్లిలో కొత్త శోభ సంతరించుకుందన్నారు. మాధవానంద స్వామి మాట్లాడుతూ దేవుడు ఒక్కడే కానీ గుడి నిర్మించడమే కాకుండా ప్రతినిత్యం పూజ చేసి మనశ్శాంతిగా ఉన్నారన్నదే గొప్ప విషయమని పేర్కొన్నారు. ప్రపంచమంతా శాంతిగా ఉండాలన్నదే లక్ష్యంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్ని గ్రామాల్లో ప్రజాసేవ కార్యక్రమాలతో పాటు విగ్రహాల నిర్మాణం చేస్తే మరింత బాగుంటుందన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైడి శ్రీధర్ గుప్తా, ఎంపీపీ రాజు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా,మాజీ ఎంపీపీ పద్మ నరసింహారెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, మండల టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కృష్ణ గౌడ్, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, భక్తులు పాల్గొన్నారు.

హత్య కేసును ఛేదించిన పోలీసులు



నవతెలంగాణ-టేక్మాల్

పెద్దశంకరంపేట మండలం బద్దారం గ్రామ శివారులో రవీందర్ అనే వ్యక్తిని అతి కిరాతకంగా నరికి చంపిన కేసును పోలీసులు చాకచక్యంగా వ్యవరించి రెండు రోజుల్లోనే కేసును ఛేదించారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలను టేక్మాల్ పోలీస్ స్టేషన్లో మెదక్ డీఎస్పీ సైదులు శుక్రవారం వెల్లడించారు. పెద్దశంకరంపేట మండలం బద్దారం గ్రామానికి చెందిన గాజు రవీందర్‌ను ఈ నెల 8వ తేదిన హత్య చేసిన విషయం తెలిసిందే. రవీందర్ గ్రామానికి చెందిన గడ్డమీది విఠల్‌కు గతంలో నుంచి పాత కక్షలు ఉన్నాయి. గత ఆరు నెలల క్రితం రవీందర్ లారీతో ఢీ కొట్టి విఠల్‌ను హత్య చేసేందుకు ప్రయత్నించాడు. విఠల్ గౌడ్ ప్రాణపాయం నుంచి తప్పించుకున్నాడు. విఠల్ గౌడ్ భార్య సర్పంచి కావడంతో గ్రామానికి సంబంధించిన విషయాల్లో భాగస్వామ్యం అవుతున్నాడు. కాగా ఈ నెల 8న గ్రామ పంచాయతీ వద్ద ఉదయం తాగునీటికి సంబందించిన విషయంలో రవీందర్, విఠల్ గౌడ్‌కు గొడవ జరిగింది. ఒకరినొకరు బెదిరించుకున్నారు. ఒకరిని ఒకరు చంపివేస్తామని హెచ్చరించుకున్నారు. అనంతరం గొడవ సద్దుమనిగింది. అదే రోజు సాయంత్రం రవీందర్‌తో పాటు భూమయ్య, ప్రభాకర్లు ఆటోలో పెద్దశంకరంపేటకు వెళ్లి తిరిగి బద్దారంకు సాయంత్రం వస్తున్నారు. ఈ క్రమంలో అదే గ్రామానికి. చెందిన విఠల్ గౌడ్‌కు చెందిన బంధువులతో పాటు అతని మిత్రులు 14 మంది ఆటోను బద్దారం గ్రామ శివారులో అడ్డగించి రవీందర్‌ను మారణాయుధాలతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. ఆటోలో ఉన్న భూమయ్యను సైతం చితక బాదారు, అతను మృతి చెందాడని వదిలి వెళ్లిపోయారు. భూమయ్య బతికి ఉండడంతో ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన రవీందర్‌ను గ్రామ శివారులోని పాడుంబాయి కుంట వద్ద గుంతలో పడేశారు. మృతుని భార్య సుజాత పిర్యాదు మేరకు కేసు విచారణ చేపట్టిన పోలీసులు ఎట్టకేలకు కేసును దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారు. ఈ హత్య కేసులో గడ్డమీది విఠల్ గౌడ్, కిషన్ గౌడ్, సత్యగౌడ్, ప్రవీణ్ గౌడ్, లక్ష్మగౌడ్, అనిల్ గౌడ్, కుమ్మరి శ్రీనివాస్, నీరుడి జయంత్, మంగలి అంజయ్య, మారుతి, నర్సింలు, ఈశ్వరయ్య, బుడ్డ మల్లేశ్, కర్బర్ల రామాగౌడ్లు హత్య కేసులో నిందితులు కావడంతో అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో అల్లాదుర్గం సీఐ జార్జ్, టేక్మాల్, పాపన్నపేట, రేగోడ్, పెద్దశంకరంపేట ఎస్ఐలు లింగం, విజయకుమార్, సత్యనారయణ,బాలరాజు ఉన్నారు.

నిరుపేద వదువుకు పుస్తె మట్టెలు అందజేసిన నాయకులు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మనోహరాబాద్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద వదువుకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు పుస్తె మట్టెలను శుక్రవారం అందజేశారు. రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్, సర్పంచ్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక బుడగ జంగాలకు చెందిన చింతల వెంకటమ్మ నర్సింలు కుమార్తె వివాహం ఉండడంతో శుక్రవారం పుస్తె మట్టెలను అందజేశారు. ఇందులో భాగంగా మాజీ గ్రామ ఉపసర్పంచ్ చిట్కుల్ వెంకట్‌రెడ్డి, నాయకులు బుచ్చయ్య, భిక్షపతి, నర్సింలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

భక్తి మార్గంతోనే మానసిక ప్రశాంతత

కూర్మ నారసింహ స్వామిని దర్శించుకున్న ఆర్డీవో



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రజలు భక్తి మార్గంలోనే మానసిక ప్రశాంతత ఉంటుందని ప్రతి ఒక్కరూ దేవాలయాల దర్శనంతో పాటు భక్తి భావాన్ని కలిగి ఉండాలని తూప్రాన్ ఆర్డీవో శ్యాంప్రకాష్ పేర్కొన్నారు. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని అత్యంత పురాతన కూర్మ నారసింహ స్వామి దేవాలయ 40వ వార్షికోత్సవ వేడుకలలో బాగంగా శుక్రవారం ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన ఉత్సవాలలో తూప్రాన్ ఆర్డీవో శ్యాంప్రకాష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రదాన పూజారి అహెూబిలం రమణయ్య పంతులు మాట్లాడుతూ, ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు మామిండ్ల కృష్ణ, కోషాధికారి శ్రీచూర్ణ విద్యాసాగర్, ప్రదాన కార్యదర్శి కంటాయపాలెం వేణుగోపాల్, తీగల అంజయ్య, మహేష్, మధుసూధన్, లక్ష్మన్, వెంకటకృష్ణ, యాదగిరిలతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ ఆపాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-చేగుంట

వంశ పార్యంపర ఆస్తులు కంపెనీ బడా బాబులు ముగ్గురు అన్నదమ్ములు ఉంటే ఇద్దరి అన్నదమ్ములతో కుమ్మక్కై, తమ్ముడిని మోసం చేస్తున్నారని టీఎస్ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దప్పు శివరాజ్ మాదిగ అన్నారు. చేగుంట మండల కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ లక్ష్మణ్ బాబుకు భూమి యజమాని రామస్వామి రవి కుటుంబ సభ్యులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతసాగర్ గ్రామానికి అన్నదమ్ముల భూవిషయమై కంపెనీ బడాబాబులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కల్పించుకొని, చిన్న తమ్ముడైన రామస్వామి రవికి తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. విక్రయించే భూమిలో తన వాటా కూడా ఉంటుందని, కేవలం వారి పేర్ల మీద పట్టా ఉండ డంతో రవికి అన్యాయం జరుగుతుందన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సరైన ప్రతులతో తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. అట్టి భూమికి సంబంధించి ఎవరైనా కొనుగోలుదారులు స్లాట్ బుక్ చేసినా తమకు తెలియపరచాలని వెంటనే రిజిస్ట్రేషన్‌ను నిలుపుదల చేయాలని తహసీల్దార్ లక్ష్మణ్ బాబును కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎంఆర్పిఎస్ జాతీయ కార్యదర్శి ఎర్ర యాదగిరి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

మహిళల విద్యాభివృద్ధికి సావిత్రీబాయి పూలే కృషి

- డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



నవతెలంగాణ-గజ్వేల్

మహిళల విద్యాభివృద్ధికి సావిత్రీబాయి పూలే కృషి చేశారని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి అన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం అనంతరావుపల్లిలో సావిత్రీబాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకుడు కొప్పు రవి,సినియర్ నాయకులు పెర్క బద్దికొట,మంజుల,అంజవ్వ,స్వామి తదితరులు పాల్గొన్నారు.



మౌనికకు ఇండియా ఇన్స్పైరింగ్ ఉమెన్ లీడర్ అవార్డు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటకు చెందిన శ్రీ విఘ్నరాజ నర్తనశాల నాట్య గురువు గోనె మౌనిక కళా రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా వారు సిటీ కల్చరల్ సెంటర్ హైదరాబాద్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇండియా ఇన్స్పైరింగ్ ఉమెన్ లీడర్ అవార్డు -2023ను అందజేశారు. ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గూడూరు చెన్నారెడ్డి, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ లయన్ కె యాదవ్ గౌడ్, తెలంగాణ హైకోర్టు సూపరింటెండెంట్ అంజని కుమారి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ డా.సురభి శ్రీధర్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా. హరి హర శర్మ, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో కోశాధికారి డాక్టర్ కోడెల మంజుల చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగిందనీ మౌనిక తెలిపారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



ముస్సిపల్ చైర్ పర్సన్ మంజుల

నవతెలంగాణ-సిద్దిపేట

కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముస్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. పట్టణ 28 వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ కళ్ళకుంట మల్లికార్జున్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, కో-ఆప్షన్ సభ్యులు రుక్సార్-వహిద్ ఖాన్, ఏ.ఈ రంజిత్, నాయకులు బాబ్ జానీ, సంజీవ్, అక్బర్ నవాబ్, మేరేజ్ కలీం, యూసఫ్, జమాల్, చంద్ , వైద్య అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక రోడ్డు నిర్మాణం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణం సమీపంలోని సంగుపల్లి గ్రామం నుంచి రైల్వే స్టేషన్‌కు రూ.57 లక్షల నిధులతో ప్రత్యేక రోడ్డును ఏర్పాటు చేస్తున్నామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఏడవ వార్డు కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రోడ్డు పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు నాయకత్వంలో గజ్వేల్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. గజ్వేల్ పట్టణ ప్రజలకు రైల్వే స్టేషన్ వరకు పలు దిక్కుల్లో రోడ్లు అవసరం ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణ్కర్ నర్సింగరావు, అమరేందర్ రావు, మామిడి శ్రీధర్, కొండపోచమ్మ డైరెక్టర్ గోలి సంతోష్ కుమార్, పంజాల రమేష్ గౌడ్, సుంకరి బాల్ కుమార్, దేశ బోయిన నర్సింలు, సాయి, నల్ల శ్రీనివాస్, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని పలువురు నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని చూసిందన్నారు. ఆధునిక విద్యతోనె స్త్రీకి విముక్తి సాధ్యమవుతుందని తన భర్తతో కలిసి 1848లో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందన్నారు. కులవ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, మహిళల హక్కుల కోసం పోరాటం చేసిందన్నారు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలేనన్నారు. ఆమె చేసిన సేవలను మహిళలు, యువత ఆదర్శంగా తీసుకొని పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐకాస జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల శంకర్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు మంద మల్లేశం, రాష్ట్ర బీసీ నాయకులు గోవింద సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందెల కిషన్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తేలు యాదగిరి, పోతు సుదర్శన్, మున్నూరు రమేష్, పద్మారెడ్డి, దాసు, వేల్పుల మల్లయ్య, ర్యాగటి దెవేందర్, ఎండీ సాజీద్, అందె మల్లేషం పాల్గొన్నారు.

దామరకుంటలో కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో శుక్రవారం ఉదయం అమ్మవారి యంత్రం, బొడ్రాయి ప్రతిష్ఠాపన, ప్రాణ ప్రతిష్ఠ దిక్పాలక క్షేత్రపాలక బలి ప్రధానం, మహా పూర్ణాహుతి కార్యక్రమం, కలశోద్వాసన అమ్మవారి పూజ దివ్య దర్శనం ఆశీర్వచనం, తీర్థ ప్రసాదములు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాలం అమ్మవారికి గ్రామ ప్రజలందరూ నైవేద్యాలు, బోనాలు సమర్పించారు. మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమానికి ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి,మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్,జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,ఎంపిటీసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్,నాచారం ఆలయ చైర్మన్ హన్మంతరావు,మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య,గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్,పీఏసీఎస్ డైరెక్టర్ దుబ్బాక యాదగిరి, వంటి మామిడి మార్కెట్ కమిటి డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి,అత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, సర్పంచులు గాయత్రి బాలనర్సయ్య, అప్పాల స్వరూప మల్లేశం,గాజే నర్సింలు,అచ్చంగారి భాస్కర్,బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు మహేశ్ యాదవ్, పత్తి రమేశ్, సంతోష్,సాయికుమార్, తదితరులున్నారు.

పారిశుధ్య కార్మికులను పట్టించుకునేదెవరు

వారంతా ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే కార్మికులు. ఎండ, వాన, రాత్రి, పగలు అని తేడా లేకుండా విధుల్లో పని చేస్తుంటారు. ప్రమాదకరమని తెలిసినా మురికాలువల్లోకి దిగి వాటిని శుభ్రం చేస్తుంటారు. దుమ్ము, ధూళి వేటిని లెక్క చేయకుండా... తమ రహదారులు, కాలనీలు పరిశుభ్రంగా ఉండాలని తపిస్తుంటారు. అయితే ఈ పని చేస్తుండటంతో వీరంతా అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్న పారిశుధ్య కార్మికుల సమస్యలపై 'నవతెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని 16 గ్రామ పంచాయతీలున్నారు. ఈ గ్రామాలలో 60 మంది పారిశుధ్య కార్మికులు పనిచేస్తుంటారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు కష్టపడి పనిచేసే పారిశుధ్య కార్మికులకే పెద్ద కష్టం వచ్చింది. దుమ్ము ధూళితో అను నిత్యం పోరాడుతుంటారు. పారిశుధ్య కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారికి అందాల్సిన 4 నెలల జీతాలు పెండింగులో ఉండటం వల్ల వారి అగచాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. జీతాలు సరిపోక.. పెరిగిన ఖర్చులు, అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. అష్టకష్టాలు పడుతున్నారు. పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా చేస్తామన్న హామీని ప్రభుత్వం తుంగలోతొక్కి... తమను ఆప్కాస్‌లో పడేసిందంటూ.. తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు లేక కుటుంబపోషణకు అప్పులు చేయాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు.

ప్రభుత్వం హెల్త్ అలవెన్సులను ఆపడం, హామీలను పక్కనపెట్టడంపై..కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడాలని డిమాండ్ చేస్తున్నారు. పట్టణ, స్థానిక సంస్థల్లో పనిచేసే క్లాస్-4 కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలుపుదల చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలే తక్కువ జీతాలతో ఇబ్బందులు పడుతున్న కార్మికులకు పథకాలు కూడా ఆపడం సమంజసం కాదంటున్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా పిఆర్సి అమలు చేయాలన్నారు. గ్రామ ప్రజలందరికీ ఆరోగ్యం కోసం తమ ప్రాణాలు పణంగా పెట్టి కొవ్వొత్తులా మారి జీవితాలను త్యాగం చేస్తూ పనిచేస్తున్నామన్నారు. మురికి కాలువలను శుభ్రం చేసి గ్రామ ప్రజలందరికీ నీళ్ల అందిస్తున్నామన్నారు. అనేక రకాల జంతువులు గ్రామ పరిధిలో చనిపోయి కళేబరాలుగా మారిన దుర్వాసనను వెదజల్లిన వాటిని తొలగించి గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని పనిచేస్తున్న తమను ఎవరు పటించుకోవటం లేదని అవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులందరూ దళితులేనని, చదువు రానివారే ఉన్నారని ప్రభుత్వం, తమను మోసం చేస్తుందని వాపోయారు. ప్రతినెల ఇవ్వవలసిన సబ్బులు, నూనెలు ఇవ్వడం లేదన్నారు. పని ప్రదేశంలో గాయాలు జరిగినా పట్టించుకోవడం లేదని, తమకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించటం లేదన్నారు. మండలంలోని పలు గ్రామాలలో జీతాలు రాకపోవడంతో



పారిశుధ్య కార్మికులు పనులకు సెలవు ప్రకటించారు.

పెండింగ్‌లో జీతాలు వెంటనే ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే ఇవ్వాలి. ప్రభుత్వం ప్రకటించిన విధంగా పీఆర్‌సీ అమలు చేయాలి. కార్మికులకు నేటి వరకు 30 శాతం పీఆర్‌సీని వెంటనే ఇవ్వాలి.

వెట్టి చాకిరీ చేస్తునాం

సఫాయి కార్మికులు

గ్రామాలలో ఉన్న మురికితో పాటు అన్ని పనులు చేయిస్తూ, నెల, నెల జీతాలు ఇవ్వకుంటే మా కుటుంబాలు ఎలా గడుస్తాయి. మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయాం.

వ్యవసాయాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి

- తుర్కపల్లి కెనాల్‌లోకి నీరు విడుదుల చేసిన అలేరు ఎమ్మెల్యే గొంగడి సునీత, ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధికి సిఎం కేసీఆర్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అలేరు ఎమ్మెల్యే గొంగడి సునీత, ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు. కొండపోచమ్మ ప్రాజెక్టు నుంచి తుర్కపల్లి ప్రధాన కాల్వ ద్వారా బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాలకు వెళ్ల దామరకుంట వద్ద రెగ్యులేటర్ కాల్వలో శుక్రవారం పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువ ద్వారా రెండు మండలాలలో 20 చెరువులను ద్వారా 868 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు, ప్రతి గుంటకు సాగు జలాలు అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో 2020లోనే తుర్కపల్లి ప్రధాన కాలువ అందుబాటులోకి తెచ్చారన్నారు. కాలువ ద్వారా ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండలంలో 14 గ్రామాల చెరువులలోకి సాగు జలాలు, అక్కడ నుంచి బొమ్మలరామారం మండలంలోకి 3 ఓ టి ద్వారా 14 చెరువులను,32.8 కిలోమీటర్లు ప్రవహించి ప్రస్తుతం ఈ కాలువ ద్వారా రెండు మండలాలలో 1285 ఎకరాలకు ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. బీడు వారిన వ్యవసాయ భూమి నేడు ప్రభుత్వం కల్పించిన సాగునీటి వసతితో సస్యశ్యామలంగా మారనుందన్నారు. అనంతరం సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఎన్సీ హరిరాం,ఎస్ఈ వేణు,ఈఈ బాలజీ, ఏఈ శ్రీలత, మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్,జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి,ఎంపిటీసిల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్,నాచారం ఆలయ చైర్మన్ హన్మంతరావు, మాజీ జెడ్పీటీసీ సింగం సత్తయ్య,వంటి మామిడి మార్కెట్ కమిటి డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి,అత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, ములుగు ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్, జెడ్పీటీసీ జయమ్మ అర్జున్ గౌడ్,బీఆర్ఎస్ సీనియర్ సర్పంచులు అప్పాల స్వరూప మల్లేశం,అచ్చంగారి భాస్కర్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జుబేర్ బాయ్, సాయిరెడ్డి రాంరెడ్డి, బింగి లక్ష్మణ్ యాదవ్, బావానందపూర్ మాజీ సర్పంచ్ కర్ణాకర్, పత్తి రమేశ్, సంతోష్, మహేశ్,తదితరులున్నారు.



రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం

- హాథ్ సే హాథ్ జోడో యాత్రకు విశేష స్పందన
- ఛత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ భాఘెల్



నవతెలంగాణ - సిద్దిపేట

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రారంభించిన హాథ్ సే హాథ్ జోడో యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నదని, దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పూర్వ వైభవం రానున్నట్లు ఛత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ బాఘెల్ అన్నారు. గురువారం రాత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కరీంనగర్ లో నిర్వహించిన సభకు ఛత్తీస్ ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ భాఘెల్ హాజరయ్యారు. తిరిగి వెళుతున్న క్రమంలో సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పలు పథకాలపై ప్రజలు ఆత్మవిశ్వాసంతో తిరిగి కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ తెలంగాణను ప్రకటించిందని తెలిపారు. బంగారు తెలంగాణ అంటూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి కావాలన్నా, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. భూపేష్ భాఘెల్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి, , టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం, సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆత్తు ఇమామ్, జిల్లా యువజన అధ్యక్షురాలు అంక్షారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సాజిద్ మీర్జాక్, గయాజుద్దీన్, హసీనుద్దీన్ పాల్గొన్నారు.

నేటి నుంచి సీతారామ, ఉమామహేశ్వర ఆలయ మహొత్సవాలు



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని పురాతన సీతారామ, ఉమా మహేశ్వర ఆలయ మహొత్సవాలకు శనివారం తెల్ల వారుజామున అంకురార్పణ జరగనున్నట్లు వేద పండితులు నంద బాల శర్మ , మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, ఆలయ కమిటీ చైర్మన్ కాల్వ శ్రీధర్ రావు , మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం ఆలయ ప్రతిష్టా మహొత్సవాల ఏర్పాట్లు పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడారు . సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో మంత్రి హరీష్ రావు సంపూర్ణ సహకారంతో అద్భుత కట్టడాలు నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో సీఎం కేసీఆర్ , మంత్రులు హరీష్ రావు , ఇంద్రకరణ్ రెడ్డి , ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి , ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, జడ్పీ చైర్మన్ రోజా శర్మ , దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొననున్నట్లు స్పష్టం చేశారు. మూడు రోజులపాటు జరగనున్న ఈ ప్రతిష్ట మహొత్సవాల్లో ఆధ్యాత్మిక, సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా, వేలాదిగా తరలివచ్చే భక్తులకు మహా ప్రసాద పంపిణీ నిరంతరంగా కొనసాగుతుందని వివరించారు కార్యక్రమాల్లో అభివృద్ధి కమిటీ సభ్యులు ఎన్సి శ్రీనివాస్ గుప్త , గోలి సంతోష్ గుప్త, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త , కళ్యాణ్కర్ నర్సింగరావు, జంగం రమేష్ గౌడ్, శ్రీధర్ పటేల్ , తోట బిక్షపతి గుప్త , కొమురవెల్లి శంకరయ్య గుప్త, కైలాస ప్రభాకర్ గుప్త , మామిడి శ్రీధర్ , సుంకరి బాల్ కుమార్, శ్రీనివాసాచార్యులు , శివకుమార్ పాల్గొన్నారు .

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం మండలంలోని వెంకటరావు పేట గ్రామంలో అనారోగ్యంతో మరణించిన జంగపల్లి మల్లమ్మ కుటుంబాన్ని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకణాల నర్సింలుతో కలిసి పరామర్శించారు. రూ.4500 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. పరామర్శించిన వారిలో రైతు బంధు గ్రామ అధ్యక్షులు బండారు స్వామి గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిగారి శివయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈదుగాళ్ల పర్శ రాములు తదితరులు ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల దుబ్బాక (కేసీఆర్ స్కూలు) లో శుక్రవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజుల రామచంద్రం తెలిపారు. పాఠశాలలో 39 మంది విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదిలో విద్యార్థులకు చక్కటి విద్యాబోధన చేశారని తెలిపారు. కలెక్టర్‌గా బాణాపురం లక్ష్మీనారాయణ, జిల్లా విద్యాధికారిగా బి నతనియల్, మండల విద్యాధికారిగా ఎం రాకేష్ ప్రధానోపాధ్యాయులుగా చిట్టిప్రోలు ధరం సంపత్‌తో పాటు, ఉపాధ్యాయులుగా చెక్కపల్లి శృతి, లలిత రిత్విక, కీర్తన, మధుప్రియ, అస్మా, సంధ్య, నవ్య, పూజ, పూజిత, రమ్య అవినాష్, పి.జశ్వంత్, సాకేత్, వేణు, మహేష్, నిఖిల్, హర్షవర్ధన్, సామ్సంను, నవీన్, కె. జస్వంత్, సాయి కౌశల్, అజయ్ కుమార్, చందు, మనోహర్, అజయ్, నరేందర్, సతీష్, అభినయ్, పీఈటీలుగా ప్రణయ్ కుమార్, సామ్సంను, రాహుల్, అటెండర్లుగా బాబు, అభిలాష్, అజయ్, తదితర విద్యార్థినీ, విద్యార్థులు చక్కగా రాణించారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులకు బహు మతులు, మెమెంటోలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతి థిగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కట్యూరి రామచంద్రం, వైస్ చైర్మన్ పుట్ట లతా నర్సింలు, విద్యా కమిటీ సభ్యు లు బిల్ల బాలరాజు, చెక్కపల్లి లక్ష్మి సుధాకర్, సిద్దయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల పరిధిలోని చెట్ల నర్సంపల్లి గ్రామానికి చెందిన పసుల కనకయ్య కుమారుడు బాలవర్ధన్ కు అనారోగ్య సమస్య ఏర్పడడంతో ప్రైవేటు హాస్పిటల్ లో వైద్యం చేసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా శుక్రవారం స్థానిక సర్పంచ్ వేమ జనార్ధన్ చేతుల మీదుగా రూ.38 వేల చెక్కును వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ, ఉప అధ్యక్షుడు స్వామి, నాయకులు, యాదగిరి, నర్సింలు, గోపి, నాగరాజు, కుమార్ పాల్గొన్నారు.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సోలిపేట సుజాత



నవతెలంగాణ - దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో గురువారం రాత్రి బీఆర్ఎస్ కార్యకర్త పంజా ప్రశాంత్ చిన్న కుమార్తె జన్మదిన వేడుకలకు దుబ్బాక దివంగత సోలిపేట రామలింగారెడ్డి సతీమణి సుజాత హాజరయ్యారు. లింగన్న ఆశయ సాధన కోసం మనందరం పనిచేయవలసిన అవసరం ఎంతగానో ఉందని ఆమె తెలిపారు. రామలింగారెడ్డి మరణించినప్పటి నుండి పార్టీ కార్యకర్తలు తల్లిని కోల్పోయిన కోడి పిల్లల్లాగా అలమటిస్తున్న విషయం తెలుసుకొని ప్రతి కార్యక్రమానికి సుజాత అక్క మీకందరికీ అండగా ఉంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. మీకు ఇలాంటి సమస్య ఉన్న ఆ సమస్యను రాష్ట్ర మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారం చేయడంలో నా వంతు పాత్ర పోషిస్తానని ఆమె కార్యకర్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు రాజేందర్, ఎస్ ఆర్ యువసేన తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని సిద్దన్న పేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరి పాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలో పై తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు.డీఈవోగా అభ్యుదయ్, ఎంఈఓగా అదిత్య, ప్రధానోపాధ్యాయులుగా హశ్రిత,మరికొందరు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగుల వీరారెడ్డి, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బెదురు తిరుపతి, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు డాకూరి భాస్కర్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు మద్దూరు ఎస్సై నారాయణ తెలిపారు. దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన యాటల మధును అదే గ్రామానికి చెందిన బొల్లు శ్రీనివాస్ ఫోన్‌లో దూషించాలని తెలిపారు. శ్రీనివాస దగ్గరకు మధు వచ్చి తనను ఎందుకు దూషిస్తున్నావని అడిగాడని తెలిపారు. దీంతో తనను చేతులతో కొడుతూ కులం పేరుతో దూషించాడని మధు శ్రీనివాస్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. యాటల మధు తనను చేతులతో కొట్టి బూతులు తిట్టాడని బొల్లు శ్రీనివాస్ మధుపై ఫిర్యాదు చేయడంతో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు పంపిణీ

నవతెలంగాణ-దౌల్తాబాద్



మండల పరిధిలోని సూరంపల్లి గ్రామానికి చెందిన లత లింగంల కూతురు నవనీత వివాహానికి పుస్తెమట్టెలను శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిప్ప దయాకర్, స్థానిక సర్పంచ్ అయ్యగారి నరసింహులు రూ.5 వేలు, లింగరాజు పల్లి సర్పంచ్ భర్త కనకరాజు రూ.2 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రణం శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ యాదవరెడ్డి సూరంపల్లి సర్పంచ్ నర్సింలు, వెంకట్, బొల్లం స్వామి, మస్తాన్ ప తాన్, ఏంకొల్ల రాజు, ఏంసి డైరెక్టర్ వెంకన్న, చంద్రారెడ్డి బాలయ్య పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే త్యాగం మరువలేనిది

- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-బెజ్జంకి



సమాజంలో అట్టడుగు వర్గాల మహిళలకు విద్యనందించి వారి హక్కుల కోసం సావిత్రి భాయి పూలే చేసిన పోరాట త్యాగం మరువలేనిదని ప్రజాసంఘాల నాయకులు కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక జ్యోతి రావు పూలే దంపతుల విగ్రహం వద్ద ప్రజాసంఘాల అద్వర్యంలో సావిత్రి భాయి పూలే వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాలర్పించారు. ఏఐవైఎస్ జిల్లా, మండలాధ్యక్షులు బోనగిరి శ్రీనివాస్, దీటీ బాలనర్స్, టీఏవైఎస్ మండలాధ్యక్షుడు వడ్లూరీ పర్శరాం, స్వేరోస్, మాలమహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కంటి వెలుగుతోనే ఆనందమయ జీవితం

నవతెలంగాణ-దుబ్బాక



కళ్లు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అందమైన ప్రపంచాన్ని చూడగలమని, కంటి వెలుగుతోనే మనందరం ఆనందమయ జీవితాన్ని గడపవచ్చని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి అన్నారు. శుక్రవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 13వ వార్డులో బాబు జగ్జీవన్ రామ్ సంఘంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని వార్డు కౌన్సిలర్ ఆస సులోచనతో కలిసి చైర్ పర్సన్ వనిత ప్రారంభించారు. అనంతరం కౌన్సిలర్ సులోచన, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ తమ కళ్లను పరీక్షించుకున్నారు. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్లు ఆస యాదగిరి, బట్టు యాదమ్మ ఎల్లం, దుబ్బాక, బాలకృష్ణ గౌడ్, కో-ఆప్షన్ సభ్యుడు ఆస స్వామి, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు గుండవెల్లి ఎల్లారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆస బూదవ్వ నర్సింలు, ఏఎంసి వైస్ చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, కెసిఆర్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ కాట్యూరి రామచంద్రం, బిఆర్ఎస్ నాయకులు పల్లె రామస్వామి గౌడ్,ఇస్తారిగల్ల ఎల్లం,వార్డు ప్రజలు పలువురున్నారు.

ఖాతాలో స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని ఖాతా ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పై తరగతి చదువుతున్న విద్యార్థులే తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా చల్ల సాయి చరణ్ రెడ్డి మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. బోధనలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు మోహన్, యాదవరెడ్డి,గోవర్ధన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



నామకరణం వేడుకల్లో పాల్గొన్న సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్

మండలంలోని అంత్వార్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగమేష్ పటేల్ కూమారుడి నామకరణ వేడుకలో జిల్లా నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి పాల్గొని ముందుగా చిన్నారుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాండరి రెడ్డి, మాజీ ఎంపీటీసీ శంకర్ పటేల్, పీఏసీ మాజీ ఛైర్మెన్ చెన్ను రాంరెడ్డి, మాజీ సర్పంచ్ మారుతీ, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గంగారం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలనా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి.. తోటి పిల్లలకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు ఏ. వెంకయ్య మాట్లాడుతూ. నేటి బాలలే రేపటి పౌరులని.. ఉన్నత చదువులు చదివి స్వగ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉత్తమ ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జడ్‌పి హెచ్‌ఎస్, ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు సిఆర్పి ఆనందం పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిహెచ్‌ఎంసీ మరియు డ్వాక్రా మహిళలకు హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రామచంద్రాపురం పట్టణంలోని ఆరోగ్య కేంద్రంలో మహిళలకు బిపి, షుగర్, ఇతర బ్లడ్ టెస్ట్ లు మరియు ఇతర హెల్త్ చెకప్స్ పరీక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప నగేష్, డిప్యూటీ కమీషనర్ బాలయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పుణ్యవతి, డాక్టర్ నాగరాజకుమారి, రేఖ, జ్యోతి, రాణి, బిఆర్ఎస్ మహిళా నాయకులూ తదితరులు పాల్గొన్నారు.



కావేలిలో కంటి వెలుగు

నవతెలంగాణ-కోహిర్

మండల పరిధిలోని కావేలి గ్రామంలో కంటికి వెలుగు కార్యక్రమం కొనసాగుతున్నది. శుక్రవారం గ్రామస్తులు శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ సమియదిన్, ఉప సర్పంచ్ పద్మ, డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-జహీరాబాద్

విశ్రాంత ఉద్యోగుల సేవలు చిరస్మనీయమని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జహిరాబాద్ అధ్యక్షులు గడ్డం జనార్ధన్ అధ్యక్షతన స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏటిఓ శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌టిఓ నర్సింహ్మాచారి ఏస్టీఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులు ఇంకా ఎవరైనా లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఉంటే ఈ నెలాఖరులోగా ఇవ్వాలన్నారు. అయితే సుమారు 46 మంది పుట్టిన తేదీ వివరాలు లేవని.. వారి వివరాలు సేకరిస్తున్నామన్నారు. అనంతరం సుమారు 20 మందిని సన్మానించారు. జహీరాబాద్ మండల ప్రధాన



కార్యదర్శి శ్రీ పటేల్ రాజేందర్ రావు, కోశాధికారి శ్రీ రమేష్ బాబు, కార్యవర్గ సభ్యులు శ్రీ మహిపాల్‌రెడ్డి, ఆజిం, చంద్రశేఖర్, విజయ లక్ష్మి, బాగరెడ్డి, దుర్గయ్య, యాకుబ్ అలి, నర్సింలు, మహబూబ్ గౌరి , యాకుబ్ అలి , సంఘ శ్రేయాభిలాషులు, మిత్రులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు నీలం మధు సాయం



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారానికి చెందిన రేఖంధర్ సత్యనారాయణ అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందాడు. అలాగే నర్రిగూడ గ్రామానికి చెందిన కాడన్న సత్తయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయాలను ఎన్ఎంఆర్ యువసేన నాయకులు బీఆర్ఎస్ రాష్ట్ర నేత, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబాలకు అందజేయంచారు. జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్,నీలం సత్యనారాయణ, జంగోని దుర్గయ్య అంబటి కృష్ణ, మున్ని నర్సిములు, రాళ్లకత్వ వినోద్, కోరబోయిన సురేష్, కంది ప్రవీణ్, సాయి రెడ్డి, దోమడుగు సత్యనారాయణ, నీలం వెంకటేష్, నీలం రాము,కాడన్న ఎల్లయ్య,విజయ కూమర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-హత్నూర

తేనే తీయడానికి వెళ్లిన ఓ వ్యక్తి.. ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చెందిన ఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఎస్సై లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ పట్టణానికి చెందిన పిట్టల చిన్నబిక్నూర్ (50) అనే వ్యక్తి గత మూడేండ్లుగా దౌల్తాబాద్‌లో ఉంటూ తేనెటీగల నుంచి తేనే తీసి వ్యాపారం చేసుకునేవాడు. ఈ క్రమంలోనే నాలుగు రోజుల క్రితం తేనే తీయడానికి కసాల గ్రామ శివారులో గల జామ తోటకు వెళ్లాడు. తేనె తీసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి అక్కడే ఉన్న నీటి గుంటలో పడిపోయాడు. అతినికి ఈత రాకపోవడంతో నీటమునిగి మృతి చెందాడు.



మృతుడికి భార్య, పిల్లలు ఎవరూ లేరని.. వారి కుటుంబ సభ్యురాలు పిట్టల రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

దివ్యాంగ ఉపాధ్యాయుడికి సన్మానం



నవతెలంగాణ-జోగిపేట

ఈనెల 19న హైదరాబాదులోని కొంపల్లి ఏరియాలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320డి కన్వెన్షన్ సందర్భంగా.. 'దివ్యాంగుల దీవెన' అనే కార్యక్రమంలో భాగంగా జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని దివ్యాంగ ఉపాధ్యాయుడు వెంకటేశంను శుక్రవారం ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ డయాబెటిస్ జిల్లా సెక్రెటరీ డాక్టర్ కే. అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు శాలువా పూలమాల మెమొంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగుల పట్ల లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సహాయ సహకారాలతో ముందుకు వెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, బృందావన్ కాలనీ అధ్యక్షులు అల్లే శ్రీకాంత్, సభ్యులు గడ్డమీది సంతోష్, కాలనీ సభ్యులు రవీందర్, రాజేందర్ రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-సదాశివపేట

మండల పరిధిలోని వెల్టూరుజిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ జోగ్గప్ప ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదివినప్పుడే మంచిసి మార్కులు సాధిస్తారన్నారు. ఈ 15 రోజులు టీ.వీ, సోషల్ మీడియాకు దూరంగా ఉండి చదువు పైన దృష్టి సారించాలన్నారు. సర్పంచ్ లక్ష్మారెడ్డి, విద్యకమిటీ చైర్మన్ మల్లేశం, పాఠశాల అధ్యాపకులు పద్మావతి, ఉషారాణి, సంగమేశ్వర్ రెడ్డి, శివలింగం, అరుణ్ కుమార్, రంజిత్



నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సోలక్‌పల్లిలో కంటి వెలుగు

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని సోలక్‌పల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం జిన్నారం ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్, స్థానిక సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వనజ కృష్ణారెడ్డి, వార్డ్ మెంబర్లు మధుసూధన్ రెడ్డి, పిఎసిఎస్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి, కృష్ణ గౌడ్, శాంత వర్మరెడ్డి, రాంరెడ్డి, వెంకట్ రెడ్డి,వైద్యులు కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గెలుపు, ఓటములు సహజమే

నవతెలంగాణ-ఝరాసంగం

క్రీడల్లో గెలుపు, ఓటములు సహజ మేనని జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేశం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిలేపల్లి తండాలో నిర్వహించిన ఫైనల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు అనేవి మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయన్నారు. అనంతరం విజయ్ తెలుగు నిలిచిన జట్టుకు ప్రత్యర్థిగా నిలిచిన జట్లకు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రాజేందర్ రెడ్డి, వినయ్ కుమార్, నాయకులు ఎస్.కె ఆఫీజ్, శంకర్, కిషన్ గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ

నవతెలంగాణ-ఝరాసంగం

మండలంతో పాటు మోడల్ స్కూల్, ఈదులపల్లి, కుప్పా నగర్, జీర్లపల్లి, బర్దిపూర్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈవినింగ్ స్పెషల్ క్లాస్‌కు సంబంధించి స్నాక్స్ పంపిణీ చేసినట్టు మండల విద్యాధికారి తెలిపారు. ప్రస్తుతం మండలంలో 304 మంది పదో తరగతి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని.. వారికి 18 రోజులకు సంబంధించి స్నాక్స్ శుక్రవారం అందించామన్నారు. ఉపాధ్యాయులు నాన్సింగ్, శివ షఫీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

దత్తక్షేత్రంలో అలరించిన సాంస్కృతిక

నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని భర్తీ పూర్ గ్రామంలో గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో గత 100 రోజుల నుండి కొనసాగుతున్న దత్తగిరి శతజ యంతి మహొత్సవాలు గురువారంతో ముగిసాయి. గురువారం రాత్రి ఆశ్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆశ్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత అనూప్ జలోటతో నిర్వహించిన ప్రత్యేక గాన కచేరి కార్యక్రమం భక్తులను సంగీత మంత్రముగ్ధులను చేసింది. ఆశ్రమ ట్రస్టు చైర్మెన్ వీరేశం, ఆశ్రమ పీఠాధిపతి సిద్దేశ్వర నందగిరి స్వామి, 108 వైరాగ్య శిఖమని అవధూత గిరి మహారాజ్, సర్పంచ్ శివలక్ష్మి కృష్ణ, వైదిక పాఠశాల విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ మహిపాల్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేద సంక్షేమం కోసం వారి కంటి సమస్యలను తీర్చి చూపును కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా హజరై విజయవంతం చేయాలని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డిరెడ్డి సూచించారు. రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 13న మనోహరాబాద్‌లో ప్రారంభమవుతున్నందున శుక్రవారం స్థానిక గ్రామ పంచాయితీ వద్ద గ్రామ సభను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలంతా కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లాయిక్, మధుశ్రీ శోభన్‌రాజ్, నవనీత దశరథ, భిక్షపతి, ఫాక్స్ డైరెక్టర్ జావీద్‌పాషా, ఐలయ్య యాదవ్, రవికుమార్, శంకర్, శరీఫ్, నవీన్, పాండు, శ్రీనివాస్, ఏన్ఎం వినోదతో పాటు ఆశా వర్కర్లు, ఐకేపి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రాలు సిద్ధం



నవతెలంగాణ-మర్కుక్

ఏప్రిల్ నిర్వహించే పదవ తరగతి పరీక్ష కేంద్రాలను మౌలిక సదుపాయాలు,గదులను తహశీల్దారు భాగ్యరేఖ, మర్కుక్ ఎస్ఐ హరిశ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మర్కుక్, పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. వారి వెంట ఆర్ఐ హరిశ్ తదితరులున్నారు.

గృహలక్ష్మి పథకంతో పేదలకు భరోసా



నవతెలంగాణ కొండపాక

గృహలక్ష్మి పథకంతో గూడు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేరుతుందని రైతుబంధు సమితి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఇల్లు లేని నిరుపేదల కోసం నాలుగు లక్షల మందికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు నిర్మించుకునే వారికి రూ. 3 లక్షలు అందజేయడం సంతోషకరమైన విషయమన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా భరోసా కల్పించే పథకాలను ఏర్పాటు చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో వెలికట్ట సర్పంచ్ రమేష్, మంగోల్ సర్పంచ్ కిరణ్ కుమార్, కనక రాములు ఆరుట్ల కనకయ్య తదితరులున్నారు.

యువకుడు అదృశ్యం

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం సిరిసనగండ్ల గ్రామానికి చెందిన బాల్ రెడ్డి గారి నవీన్ కుమార్ రెడ్డి (28) మార్చి 3వ తేది నుంచి కనబడడం లేదని ఎస్ఐ పుష్పరాజ్ తెలిపారు. కొమరవెల్లి కమాన్ బస్టాప్ వద్ద ఈ నెల మూడవ తేది నుంచి కనిపించడం లేదని తెలిపారు. ఇప్పటివరకు ఆచూకీ లభ్యం కాలేదన్నారు. కాగా నవీన్ కుమార్ రెడ్డి బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు. ఇటీవల గ్రామానికి వచ్చిన ఆయన ఈ నెల మూడున బెంగళూరు వెళ్లేందుకు కొమరవెల్లి కమాన్ వద్ద బస్సు ఎక్కే సమయంలో అదృశ్యమైనట్టు తెలిపారు. యువకుని తండ్రి ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలి

10, 12వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు
ఎంపీపీ మాసుల శ్రీనివాస్

నవతెలంగాణ-చేగుంట : విద్యార్థులు చదువు పట్ల ఒక లక్ష్యాన్ని ఎంచుకొని మంచి ఉత్తీర్ణత సాధించి ముందుకు సాగినప్పుడే మొదటగా సంతోషపడేది గురువులు తల్లిదండ్రులని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు, చేగుంట మండలం రెడ్డిపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ కళ్యాణి అధ్యక్షత నిర్వహించిన పదవ తరగతి, 12వ తరగతి, విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎంపీపీ మాసుల శ్రీనివాస్ , జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్, డీసీడీఓ జ్యోతిలు హాజరయ్యారు. అనంతరం వారిని విద్యార్థులు పుష్పగుచ్చాలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. పాఠశాల విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ఎంపీపీ



మాసుల శ్రీనివాస్, డీసీడీఓలు జ్యోతిలు శాలువాతో సన్మానించి రూ, 500 నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమేష్, దేవయ్య, ఉపాధ్యా యులు విజయ, కౌసల్య, మల్లేశ్వరి, శ్రీలత, కవిత,శ్రీవాణి, గిరిజ, భాగ్యలక్ష్మి, దేవలక్ష్మి, శైలజ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

బడుగు, బలహీన వర్గాలకు నిధులు కేటాయిస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం, ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి పేదల పక్షపాతి అని నిరూపించుకున్నారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి అన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలు సొంత స్థలాలలో నిర్మించుకోవడానికి గృహలక్ష్మి పథకం కింద నాలుగు లక్షల ఇళ్లకు మూడు లక్షల రూపాయల చొప్పున నిధులు కేటాయించడం గొప్ప విషయమన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ యూత్ విభాగం పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షుడు మహిపాల్ గౌడ్, నాయకులు ఇరుగింటి రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దళితుల పక్షపాతి కేసీఆర్

క్యాబినెట్ సమావేశంలో దళితులకు దళిత బంధు రెండో విడత ఒక లక్ష 30 వేల మందికి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిద్దిపేట మున్సిపాలిటీ మూడో వార్డు రంగదాంపల్లిలో టీఆర్ఎస్ దళిత సంఘ



నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావు చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు డబ్బేట శ్రీనివాస్, బాకీ కిషన్, ఐరేని బాలు, ఐరేణి మల్లేశం, డబ్బేట ఆంజనేయులు, లింగం, మహేష్ ,రాజయ్య, బాల్ రాజు, భగవాన్,కరుణాకర్, నరసింహులు, మహేష్, అంకుశం,పర్శరాములు,దయాకర్, శ్రీకాంత్, బిక్షపతి, రమేష్,శివ, కార్తీక్, మధు,శివప్రసాద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

వరి పంటసాగుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

వరి పంటలో ప్రస్తుత దశలో అగ్గి తెగులు కాండం తొలుచు పురుగు వల్ల అధికంగా నష్టాన్ని కలిగిస్తుందని మండల ఏఈఓ సంతోష్ సూచించారు. శుక్రవారం మండలంలోని ఇమ్మంపూర్ గ్రామంలో రైతులకు వరి పంటలో వచ్చే కాండం తోలుచు పురుగు, అగ్గి తెగులు నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత దశలో వరి పంటలో అగ్గి తెగులు సోకి అధికంగా నష్టాన్ని కలిగిస్తుందని. నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. పైరు చిరుపొట్ట దశలో అగ్గి తెగులు లక్షణాలు



గమనించినట్లయితే ఆఖరి దఫా యూరియా కొన్ని రోజులు తాత్కాలికంగా ఆపాలని సూచించారు.

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ- చేగుంట

చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో శుక్రవారం చేగుంట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సుంచు పోచమ్మ కీర్తిశేషులు సంగయ్యల ఏకైక పుత్రుడు పోచయ్య (జానీ) వివాహానికి స్థానిక సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ 50 కేజీల బియ్యంను అందజేశారు.

విద్యార్థులను అభినందించిన కౌన్సిలర్

నవ తెలంగాణ-సిద్దిపేట

పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన 5కే రన్ లో సుమారు 2000 మంది పాల్గొనగా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న హారిక ద్వితీయ స్థానం సాధించి రూ.7000, హిందూ తృతీయ స్థానం సాధించి రూ.5000/- పొందడం సంతోషంగా ఉందని 43వ వార్డ్ కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమ ఎల్లం యాదవ్ అన్నారు. పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధాన



ఉపాధ్యాయులు కె. శ్రీదేవి, సుజాత, సువర్ణలత, ఉదయశ్రీ, శకుంతల, ప్రభ, జాకెరా, పద్మావతి, పర్శరాములు, రంగచార్యులు, హిమబిందు, అక్బరున్నిసా తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో రైతు దీక్ష



నవతెలంగాణ-కొండపాక

బీజేపీ ఆధ్వర్యంలో కుకునూరుపల్లిలో శుక్రవారం రైతు దీక్ష నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఈ దీక్షలో పాల్గొన్నారు. అనంతరం కుకునూరుపల్లి, కొండపాక తహసీల్దార్లకు వినతిపత్రం అందజేశారు. లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని, ధరణిలో ఏర్పడ్డ సమస్యలను వెంటనే తొలగించాలని, రైతులకు నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సన్మానం

నవతెలంగాణ-నంగునూరు

ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని జేపీ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వార్డు సభ్యులకు, డైరెక్టర్లు, ఏఎన్ఎం, జీఎన్ఎమ్, అంగన్వాడి టీచర్, గ్రామ పంచాయతీ సిబ్బందికీ, గ్రామ మహిళా సమైక్య సంఘం మహిళలను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి నాయక్, ఉప



సర్పంచ్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

రూ.5.12 లక్షలకు తైబజార్ వేలం

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో (2023-24) దుబ్బాక పశువులు, మేకలు, గొర్ల సంతకు వేలం పాటను మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూం రెడ్డి, కమిషనర్ గణేష్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలం పాటలో రూ.15.12 లక్షలకు గజ్వేల్‌కు చెందిన తలకొక్కుల రాజేశం వేలంపాటను దక్కించుకున్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం



నిర్ణయించిన ధరలనే తీసుకోవాలని, ఒక్కో మేకకు క్రయ, విక్రయదారులు రూ.40లు చెల్లించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని కమీషనర్ గణేష్ రెడ్డి వెల్లడించారు.

మృతుని కూతురిపై ఫిక్స్ డిపాజిట్ చేసిన పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని ఆకునూరు గ్రామ పంచాయతీలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న అదే గ్రామానికి చెందిన ఉల్లెంగల సిద్దేశ్వర్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనతో పాటు చదువుకున్న 1992 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు శుక్రవారం సిద్దేశ్వర్ కూతురు పేరుమీద రూ.35 వేలు ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును ఆయన కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎ. కృష్ణారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి,శ్రీనివాస్, కె.తిరుపతి, సిహెచ్.శేఖర్, హెచ్. విజయ, ఏ. కరుణ శ్రీ, కె. శారద, పి. విజయనిర్మల, పి. రాజిరెడ్డి, పి. లక్ష్మణ్, ఎం. లక్ష్మారెడ్డి, ఎం. రాజేశ్వరి, కె.ఆంద్రయ్య, ఆర్. తిరుపతి, జి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి కాంగ్రెస్ ఆర్థిక సాయం

నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో గురువారం చెరువులో గొర్రెలను కడుగుతూ తండ్రి కొడుకు మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆది శ్రీనివాస్,పీఏసీఎస్ డైరెక్టర్ కొమ్ము రవి, భూమని బాలరాజు, వెంకటేష్, సత్తయ్య, నరేష్, మహేందర్, కిష్టయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేగొండలో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రేగొండ గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మాలోతు లక్ష్మీ బీలు నాయక్, జడ్పిటిసి భూక్యా మంగా శ్రీనివాస్, సర్పంచ్ మూల నిర్మల సూర్య రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు చూపునివ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కంటి సమస్యలు ఉన్న వారు ఎవరైనా సరే పరీక్షలు చేయించుకొని, సమస్య ఉంటే కళ్లద్దాలు తీసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా సమస్య తీవ్రతరమైన వారికి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య ఆపరేషన్ సదుపాయం అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమి, నారాయణదాసు హెచ్ఈఓ, పంచాయతీ కార్యదర్శి చిరంజీవి, ఏఎన్ఎం చంద్రకళ, జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ కొమరయ్య,ఆశాలు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలుడిపై కుక్కల దాడి



నవతెలంగాణ-రామచంద్రాపురం

సంగారెడ్డి జిల్లా తెల్లపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎంఐజీ విద్యుత్ నగర్ రోడ్డు నంబర్ 15లో బాలుడుపై కుక్కల దాడి చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఆ కాలనీకి చెందిన ముజీబ్ కుమారుడు ముదబీర్(16) ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం రోడ్డుపై వెళ్తున్న ముదబీర్‌పై కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించారు.

మహిళా ప్రముఖులకు సన్మానం

నవ తెలంగాణ - సిద్దిపేట

శ్రీ సంతోషిమాత మాతృ మండలి సభ్యులకు, ఆలయ మహిళా సిబ్బందికి, మహిళా ప్రముఖులకు, పూర్వ పాలక మండలి మహిళా ధర్మకర్తలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూర్వ పాలక మండలి చైర్మన్ లు కాచమ్ కాశీనాథ్, బచ్చు రమేశ్, శానిటరీ ఇన్స్పెక్టర్ మాధవి, కో ఆప్షన్ సభ్యురాలు బచ్చు సుజాత, మాజి కౌన్సిలర్ ధర్మవరం స్వప్న బ్రహ్మం, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గాదగోని సత్యం గౌడ్, కోమరవెల్లి కళ్యాణి, గందె మాధురి, పోకల సంతోష్ కుమార్, ఆలయ సిబ్బంది శంకర్, వాసు, అర్చకులు రామకృష్ణ, మధుసూధన్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

నవ తెలంగాణ-సిద్దిపేట

వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి పుట్టినరోజు సందర్భంగా శివ్వ రాణి-శ్రీనివాస్ సహకారంతో వర్ష వివాహ సందర్భంగా 50 కేజీల బియ్యం అందించడం జరిగిందని వాసవీక్లబ్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పీఆర్వో అయిత శంకర్, చెందిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

రామకోటి రామారాజు కృషి అభినందనీయం

నవ తెలంగాణ -గజ్వేల్

భద్రాచల దేవస్థాన పిలుపు మేరకు కోటి తలంబ్రాల దీక్షను చేపట్టిన శ్రీరామకోటి భక్త సమాజం గొప్ప కార్యక్రమం చేపట్టిందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. శుక్రవారం 1వ వార్డులోని ప్రాథమిక పాఠశాల ఆవణలో కౌన్సిలర్ బొగ్గులచందు నిర్వహణలో మహిళలు పెద్ద ఎత్తుల పాల్గొని భక్తి శ్రద్ధలతో రామనామాన్ని స్మరిస్తూ వడ్లను వలిచి తమ తమ భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో సామాజిక సమరసత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల నరేష్ బాబు, స్కూల్ హెడ్మాస్టర్ లక్ష్మీప్రసన్న, మరియు ప్రసాద్, ఉపాధ్యాయులు ప్రతిభ, శారదా, పాపారావు, నీరుడు స్వామి, నాయకులు ఉప్పల్ మధు, రాచకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రహదారులు.. సమస్యలకు ఆవాసాలు

- మంత్రి హరీశ్ రావు ఆదర్శానికి గండి కొడుతున్న కాంట్రాక్టర్లు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, పాదచారులు



నవతెలంగాణ-సిద్ధి పేట

సిద్దిపేట పట్టణమంటే రాష్ట్రంతో పాటు దేశంలో అనేక విషయాలలో ఆదర్శంగా నిలు స్తున్నది. వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు పట్టణంలో మురుగు కనబడకుండా, ప్రజలకు దోమల బెడద నివారించడానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఇందుకు కేంద్రం నుంచి నిధులు తెచ్చి మరీ పనులు చేయిస్తున్నారు. కానీ ఆయన ఆదర్శానికి కాంట్రాక్టర్లు గండి కొడుతున్నారు. పట్టణంలోని 43 వార్డులలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం కోసం సంబంధిత కాంట్రాక్టర్లు పనులు చేపట్టారు. పట్టణములో కొన్ని వార్డ్ లలో పనులు నత్త నడకన సాగుతుండడంతో ఆ ప్రాంతాల్లో రహదారుల వల్ల వాహన దారులకు, పాదచారులకు ఇబ్బదులు కలుగు తున్నాయి. గత రెం డు... మూడు సంవత్సరాల నుండి పనులు ఇంకా కొనసాగుతూనే ఉండడంతో పట్టణ వాసులు అనేక ఇబ్బంది లకు గురవు తున్నారు. రహదారులు సరిగా లేక అనేక ప్రమాదాలు కూడా జరిగాయి.

ఇబ్బందుల్లో హనుమాన్ నగర్ వాసులు

హనుమాన్ నగర్ లో సిటిజన్ స్కూల్ పక్కన ఉన్న కాలనీలో 2019లో బతుకమ్మ పండుగ సమయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మెయిన్ పైప్ లైన్ కోసం కాంట్రాక్టర్ పనులు చేపట్టారు. ఏడాది తర్వాత 2020లో బతుకమ్మ పండుగ సమయంలో నే మెయిన్ పైప్ కు నాలుగు దిక్కుల ఛాంబర్ ను ఏర్పాటు చేశారు. కానీ ఛాంబర్ లు ఏర్పాటు చేసి 3 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఆ ఛాంబర్ లకు ఇండ్ల నుండి వచ్చే మురికి కాల్వలను ఇంకా కలుపలేదు. దీని మూలంగ గతంలో ఉన్న సిసి రోడ్డును పైపులైన్ కోసం తవ్విపెట్టాగా, ఇంటి నుండి చాంబర్లకు మురికి కాలువలు కలుపక పోవడంతో , సీసీ రోడ్డు పోయకపోవడంతో రోడ్లన్నీ గుంతల మయంగా మారి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. కాంట్రాక్టర్లు వెంటనే వార్డుల వారీగా పనులను ముగిస్తూ వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

పార్టీలకు క్యాబినెట్ నిర్ణయాలు చెంపపెట్టు

నవ తెలంగాణ- గజ్వేల్

కులమతాలను అడ్డం పెట్టుకొని రాజకీయం చేసే పార్టీలకు కేసీఆర్ క్యాబినెట్ నిర్ణయాలు చెంపపెట్టు లాంటివని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతాలను అడ్డం పెట్టుకొని ఓట్ల రాజకీయం చేసే పార్టీలకు ప్రజలు తరిమికొట్టే రోజు దగ్గర పడ్డాయన్నారు. కాశి, శబరిమలై తదితర చోట్ల ప్రత్యేక వసతి గృహాలను నిర్మించేందుకు తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించిన నిర్ణయాలతో యావత్ భారతదేశం గౌరవపడుతుందన్నారు. సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ మరోసారి పేదల పక్షపాతిగా కేసిఆర్ ప్రభుత్వం అధ్బుతమైన నిర్ణయాలు తీసుకుందన్నారు. పేదల గృహ నిర్మాణానికి 3లక్షల ఆర్థిక సహాయం అందించే గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభించడంతో గ్రామాల్లోని పేద ప్రజలు ఎక్కడ లేని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. దళిత బంధు ద్వారా 10 లక్షల రూపాయలు అందివ్వడం వల్ల వారు ఆర్థికంగా ఎంతో ఎదిగే అవకాశం కల్గుతుందన్నారు. పోడు భూములకు కూడా పట్టాలు ఇవ్వటం వల్ల ఆదివాసీ, గిరిజనుల జీవితాల్లో కేసిఆర్ వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గొల్ల కురుమలు కూడా మిగిలిన 50 శాతం గొర్రెల పంపిణీ చేపట్టడంతో ఆర్థికంగా చేయుత లభిస్తుం దన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని యాత్రలు చేపట్టినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు.

సీతారామ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కౌన్సిల్ సభ్యులు

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో నేటి నుంచి జరగనున్న సీతారామ ఉత్సవాల ఏర్పాట్లను స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మి కిషన్ రెడ్డి, చందన రవీందర్, అల్వాల బాలేష్, గుంటుక శిరీష రాజు, మామిడి విద్య రాణి శ్రీధర్ తదితరులు పరిశీలించారు. మూడు రోజులపాటు జరిగే సీతారామ విగ్రహ ప్రతిష్ట విజయవంతం కోసం అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో దేవాలయం పునర్నిర్మాణం కోసం రూ.ఐదు కోట్లు మంజూరు చేశారన్నారు.

నేషనల్ యూత్ వలంటీర్ల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

నవ తెలంగాణ-సిద్దిపేట

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర 2023-24 సంవత్సరానికి నెహ్రూ యువ కేంద్ర సిద్దిపేట జిల్లాలో పని చేయడానికి నేషనల్ యూత్ వలంటీర్ల ఎంపిక కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 18-29 సంవత్సరాల మధ్య వయసు కలిగి, ఆసక్తి గల యువతీ యువకులు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన వలంటీర్లకు నెలకు గౌరవ వేతనం రూ.5 వేలు చెల్లించబడుతుందని, ఎంపికైన వారు కొత్త యువజన సంఘాలు ఏర్పాటు చేయడం, యాక్టివ్ చేయడం, క్రీడలు, ఆరోగ్యం, అక్షరాస్యత, పారిశుద్ధ్యం, డిజిటల్ ఇండియా మరియు ఇతర సామాజిక అంశాలపై యువతను చైతన్యపరచి పలు కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని తెలిపారు. పదవ తరగతి పాసై, కంప్యూటర్ పై పరిజ్ఞానం, ట్విట్టర్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, డాక్యుమెంటేషన్, పరిజ్ఞానం కలిగి ఉండాలని, ఎన్ఎస్ఎస్, ఎన్ సి సి వాలంటీర్లకు, నెహ్రూ యువ కేంద్ర అనుబంధ యువజన సంఘం సభ్యులకు, యువతి మండలి యువతులకు, మహిళలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుందని తెలిపారు. మార్చి 24 లోపు డబ్ల్యు డబ్ల్యు డాట్ ఎన్ వై కే ఎస్ డాట్ ఇన్, వ్యక్తిగతంగా దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. మరిన్ని వివరాలకు 96508898928, కిరణ్ కుమార్ జిల్లా కార్యక్రమ అధికారి 9963056730లో సంప్రదించాలని కోరారు.

వివాహానికి హాజరైన నాయకులు

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన బి.కర్ణాకర్-లావణ్య వివాహం అలియాబాద్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగింది. ఈ వివాహ వేడకలకు బీఆర్ఎస్ మర్కుక్ మండలాద్యక్షులు కర్ణాకర్ రెడ్డి, మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొండపోశమ్మ ఆలయ డైరెక్టర్ మాధవరెడ్డి, వంటి మామిడి మార్కెట్ కమిటి డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి,అత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి,బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాద్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, బీఆర్ఎస్ మర్కుక్ గ్రామాద్యక్షులు టి.అజయ్ రెడ్డి, నాయకులు గోపాల్ రెడ్డి, మొర్సు శ్రీనివాస్ రెడ్డి, మొర్సు కర్ణాకర్ రెడ్డి,,నాగిరెడ్డి,పాపోల్ల రాజు,అజయ్ పటేల్,కర్రోల్ల నవీణ్,తదితరులున్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని చేబర్తి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఈవోగా హర్షవర్ధన్, ఎంఈవోగా అజయ్, హెచ్ఎంగా వైష్ణవి, ఉపాధ్యాయులుగా లోహిత, వర్షిని, కీర్తన, వాణిశ్రీ, అభిత, రజిత, నితీష్, అరుణ్, శివ, భానుచందర్, మనోజ్, అభిరాం, చరణ్ వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు,ఉపాధ్యాయులు జ్యోతి, స్వాతి, నాగలక్ష్మి సుదిష్ణ,విద్యార్థులు, తదితరులున్నారు.

బీరప్ప ఉత్సవాలకు విరాళం

నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలం, రిమ్మనగూడగ్రామానికి చెందిన బీరప్ప స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, కుర్మ సంగం పెద్దలు నాచారం గుట్ట లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ ను కలిసి బీరప్ప స్వామి కల్యాణ మహోత్సవ పత్రిక ను అందజేశారు. శుక్రవారంఉత్సవానికి కొట్టాల యాదగిరి ముదిరాజ్ తన వంతు సహాయంగా రూ.10 వేల నగదును కమిటీ సభ్యులకు అందజేశారు. ఇందులో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి ముదిరాజ్, మైనింగ్ కాంట్రాక్టర్ కొట్టాల శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రామాలయం విగ్రహ ప్రతిష్ఠాపనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి



నవ తెలంగాణ- గజ్వేల్

రామాలయం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి అన్నారు. గజ్వేల్‌లోని పురాతన దేవాలయం సీతారామ ఉమామహేశ్వర దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపన పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుండి మూడు రోజులు నిర్వహించే ఉత్సవాలకు దాదాపు పనులు పూర్తి అవుతున్నాయని యాగశాల మండపం ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రతిరోజు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు భోజన సౌకర్యం ఉందని ప్రతి ఒక్కరూ పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలని జంట దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపన కోసం విరాళాలు ఇచ్చిన వారికి దైవ కృపా కటాక్షాలు ఉంటాయని ఇంకా విరాళాలు ఇచ్చే వారు ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించవచ్చు అని అన్నారు. అదేవిధంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఈనెల 13న ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ కార్యక్రమంలో పాల్గొంటారని ఆశిస్తున్నామన్నారు. తాము కలిసినప్పుడు కార్యక్రమం వస్తానని భరోస ఇచ్చినట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేస్తున్న మన్నారు. రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీష్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేస్తారని ఆయన చెప్పారు.